


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 254 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 21 జనవరి 2026 | వెల : 4/-


# ఫోన్ ట్యాపింగ్‌తో నాకేం సంబంధం


మంత్రుల వ్యవహారం నుంచి దృష్టి మళ్లించేందుకే నాపై విచారణ

సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కుంభకోణం బయటపెట్టినందుకే తనపై కక్ష సాధింపు చర్యలు

రేవంత్‌రెడ్డి బావమరిదే రూ.వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు


బొగ్గుస్కామ్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

రేవంత్‌రెడ్డి నిజాయతీపరుడైతే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.



హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు సిట్ విచారణ ముగిసింది. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కుంభకోణం బయటపెట్టినందుకే తనపై కక్ష సాధింపు చర్యలు చేపట్టారని ఆరోపించారు. "ఫోన్ ట్యాపింగ్ కేసులో నిరాధార ఆరోపణలు చేశారు. రేవంత్‌రెడ్డి బావమరిదే రూ.వేల కోట్ల కుంభకోణానికి తెరలేపారు. బొగ్గుస్కామ్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. రేవంత్‌రెడ్డి నిజాయతీపరుడైతే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. సిట్టింగ్ జడ్జికి అన్ని ఆధారాలు అందిస్తాం. మంత్రుల మధ్య వాటాల పంపకం రోడ్డు మీదకు వచ్చింది. మంత్రుల వ్యవహారం నుంచి దృష్టి మళ్లించేందుకు నాపై విచారణ చేపట్టారు. - మిగతా 3లో




## తమిళనాడులో మళ్లీ గవర్నర్ Vs సర్కార్

- అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్
- జాతీయ గీతాలాపనకు నో చెప్పిన స్పీకర్
- మంగళవారం నుంచి ప్రారంభమైన తమిళనాడు అసెంబ్లీ సమావేశాలు
- వాకౌట్ చేసిన గవర్నర్- గతంలోనూ ఇలా సభ నుంచి వెళ్లిపోయిన ఆర్ఎన్ రవి
- మైక్‌ను స్విచ్ఛాఫ్ చేశారు, మాట్లాడనివ్వలేదు : గవర్నర్ కార్యాలయం
- మేం ఇచ్చిన ప్రసంగాన్నే చదవాలి : సీఎం స్టాలిన్
- గవర్నర్ ప్రసంగించినట్టుగానే నమోదు చేయిస్తాం : సీఎం
- రెండేళ్లలో మూడుసార్లు వాకౌట్

# నియోజకవర్గానికో స్క్రీనింగ్ కమిటీ

- మున్సిపాలిటీల్లోనూ 'సర్పంచ్' రిజల్ట్ రిపీటవ్వాల్సిందే!
- మున్సిపాలిటీల్లో అత్యధిక సీట్లు సాధించేలా కాంగ్రెస్ ప్రణాళిక
- లోక్‌సభ సెగ్మెంట్ల వారీగా స్క్రీనింగ్ కమిటీల ఏర్పాటు
- పార్టీ తరపున పోటీ చేయాల్సిన అభ్యర్థిని ఎంపిక చేయనున్న కమిటీలు



హైదరాబాద్

త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అధిక స్థానాలు గెలిచేలా అధికార కాంగ్రెస్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఇంఛార్జ్‌లను నియమించగా, స్క్రీనింగ్ కమిటీల ఏర్పాటుపై దృష్టి సారించింది. అభ్యర్థుల ఎంపికతో పాటు ఎన్నికల్లో విజయానికి తగిన వ్యూహరచనలు సైతం కమిటీ చేయనుంది. నియోజకవర్గాల్లో నాయకుల మధ్య విభేదాల పరిష్కారంపైనా హస్తం పార్టీ దృష్టి సారించింది. నిర్లక్ష్యంగా వదిలేస్తే పురపాలక ఎన్నికల్లో నష్టం జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. సర్పంచ్‌ల ఎన్నికల్లో దాదాపు 60 శాతానికి పైగా ఫలితాలు సాధించిన కాంగ్రెస్, మున్సిపల్ ఎన్నికల్లో పట్టు పెంచుకోవాలని చూస్తోంది. వీలైనన్ని ఎక్కువ స్థానాలు సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే లోక్‌సభ సెగ్మెంట్ల వారీగా మంత్రులను ఇంఛార్జ్‌లుగా పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి నియమించారు. ఇంఛార్జ్ మంత్రి ఛైర్మన్‌గా లోక్‌సభ స్థానం పరిధిలోని డీసీసీ అధ్యక్షులు కన్వీనర్లుగా, ఎంపీలు, ఎమ్మెల్యేలు, లోక్‌సభకు పోటీ చేసిన నేతలు, సీనియర్ - మిగతా 3లో




# బీజేపీ చేతిలోనే దేశం సురక్షితం



భారతీయ జనతా పార్టీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తు చేసుకున్నారు. తొలిసారి బంగాల్, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్ అంటూ చెప్పుకొచ్చారు. దిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు. అయితే బీజేపీలో సాధారణ కార్యకర్త కూడా పార్టీ జాతీయ అధ్యక్షుడు కాగలరని ప్రధాని మోదీ తెలిపారు. భారతీయ జనతా పార్టీ నిర్ణయాలు, ఎంపిక అన్నీ ప్రజాసామ్యయుతంగా ఉంటాయని చెప్పారు. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయన్నారు. కార్యకర్త కేంద్రంగా పార్టీ సిద్ధాంతాలు ఉంటాయని తెలిపారు. బీజేపీ కార్యకర్త అని అనిపించుకోవడమే తన గర్వకారణంగా ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు.

**పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది: ప్రధాని**

గతంలో ఎల్‌కే అద్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించామని మోదీ గుర్తు చేసుకున్నారు. అందరి కృషితోనే వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగిందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉందని తెలిపారు. బీజేపీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు మోదీ తెలిపారు.

**నాయకత్వం మారినా, గమ్యం మారొద్దు!**

"బీజేపీలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. పార్టీ కోసం కృషి చేయాలి. కొత్తగా వస్తున్న మార్పులను పార్టీ అందిపుచ్చుకోవాలి, అనుసరించాలి. రేడియో నుంచి ఏఐ పరిజ్ఞానం వరకు అన్నింటినీ ఉపయోగించుకోవాలి. పార్టీ బాధ్యతలను జీవనశైలిగా భావించాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారుతాయి, లక్ష్యం మారదు. నాయకత్వం మారినా మన గమ్యం మారొద్దు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి" అంటూ మోదీ పిలుపునిచ్చారు.


**కేరళలో కూడా అవకాశాలు**

గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని ప్రధాని మోదీ తెలిపారు. గతంలో గెలవని రాష్ట్రాల్లోనూ ఈ 12 పన్నెండేళ్లలో గెలిచి చూపించామని అన్నారు. తొలిసారి బంగాల్, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళలో కూడా బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని మోదీ అన్నారు. దేశంలో ఒక్కో పార్టీది ఒక్కో విధానమని, కాంగ్రెస్ పార్టీది కుటుంబ మోడల్ అంటూ విమర్శించారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్ అంటూ చెప్పుకొచ్చారు.

**నితిన్ నబీన్‌కు మోదీ అభినందనలు**

ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా తాను అభివర్ణించిన బీజేపీకి అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు నితిన్ నబీన్‌కు అభినందనలు తెలిపారు మోదీ. ఆయన బాధ్యత కేవలం బీజేపీని నిర్వహించడంతోనే ముగిసిపోదని అన్నారు. "పార్టీ విషయానికి వస్తే, నితిన్ బాస్, నేను ఒక పార్టీ కార్యకర్తను. ఇప్పుడు గౌరవనీయులైన నితిన్ నబీన్ జీ మనందరికీ అధ్యక్షుడు. ఆయన బాధ్యత కేవలం బీజేపీని నిర్వహించడం మాత్రమే కాదు, ఎన్డీఏ మిత్రపక్షాలన్నింటి మధ్య సమన్వయం ఉండేలా చూడటం కూడా" అని ప్రధానమంత్రి అన్నారు. రాబోయే దశాబ్దాల ప్రాముఖ్యాన్ని నొక్కి చెబుతూ, ప్రధాని మోదీ, "రాబోయే 25 సంవత్సరాలు చాలా ముఖ్యమైనవి. ఈ కాలంలోనే అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాల్సి ఉంది. అది జరగడం ఖాయం" అని అన్నారు. నితిన్ పార్టీ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. నితిన్ నబీన్‌లో ఉన్న యువశక్తి, అనుభవం పార్టీకి పనికొస్తుందని చెప్పారు. 45 ఏళ్ల నబిన్ ఆర్థిక, సామాజిక, సాంకేతిక రంగాలలో పెద్ద మార్పులను చూసిన తరానికి చెందినవారని తెలిపారు.

# తమిళనాడులో మళ్లీ గవర్నర్ Vs సర్కార్



అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన వేళ తమిళనాడులో గవర్నర్ వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారం మళ్లీ మొదలైంది. తాజాగా మంగళవారం ఉదయం అసెంబ్లీ సెషన్ ప్రారంభం కాగానే రాజకీయ రగడ రాచుకుంది. శాసన సభను ఉద్దేశించి ప్రసంగించడానికి గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీకి చేరుకున్నారు. తొలుత తమిళనాడు రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం జాతీయ గీతాన్ని ప్లే చేసి, అందరూ ఆలపించాలని అసెంబ్లీ స్పీకర్ ఎం అప్పావుకు గవర్నర్ సూచించారు. అయితే అందుకు స్పీకర్ నిరాకరించారు. దీంతో అసెంబ్లీలో ప్రసంగించకుండానే గవర్నర్ ఆర్ఎన్ రవి వాకౌట్ చేశారు. అలా అసెంబ్లీ ప్రసంగించకుండా గవర్నర్ వాకౌట్ చేయండి ఇది మూడోసారి.

**మైక్‌ను స్విచ్ఛాఫ్ చేశారు, మాట్లాడనివ్వలేదు : గవర్నర్ కార్యాలయం**

అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేసిన వెంటనే, సభలో జరిగిన పరిణామాల వివరాలతో తమిళనాడు గవర్నర్ కార్యాలయం లోక్ భవన్ ఓ మీడియా ప్రకటన విడుదల చేసింది. 'సభలో పదేపదే గవర్నర్ ఆర్ఎన్ రవి మైక్‌ను స్విచ్ఛాఫ్ చేశారు. ఆయనను మాట్లాడనివ్వలేదు. దళితులపై దాడులు, దళిత మహిళలపై లైంగిక హింసాకాండ వంటి వ్యవహారాలను గవర్నర్ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేర్చలేదు' అని గవర్నర్ కార్యాలయం విమర్శించింది. రాష్ట్ర ప్రభుత్వం తప్పులతడకగా ఉన్న ప్రసంగాన్ని తయారుచేసి గవర్నర్‌కు ఇచ్చిందని, అందుకే ఆయన ప్రసంగించేందుకు నిరాకరించారని స్పష్టం చేసింది. తమిళనాడుకు రూ.12 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులు వచ్చాయనే అంశాన్ని ప్రసంగంలో రాశారని, అది వాస్తవదూరమైన అంశమని పేర్కొంది. మరోసారి తమిళనాడు అసెంబ్లీలో జాతీయ గీతం అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని లోక్‌భవన్ పేర్కొంది. ప్రాథమిక రాజ్యాంగ విధిని అసెంబ్లీ స్పీకర్ అమలు చేయలేదని తెలిపింది. ఈ కారణాల వల్లే అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్ చేశారని వెల్లడించింది.

**మేం ఇచ్చిన ప్రసంగాన్నే చదవాలి : సీఎం స్టాలిన్**

రాష్ట్ర అసెంబ్లీ సంస్కృతి, సంప్రదాయాలకు తిలోదకాలిస్తూ గవర్నర్ ఆర్ఎన్ రవి వాకౌట్ చేశారని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. అసెంబ్లీ సెషన్ ప్రారంభంలో గవర్నర్ ప్రసంగించాలనే సంప్రదాయానికి తూట్లు పొడిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసి ఇచ్చిన ప్రసంగాన్నే గవర్నర్ చదవాల్సి ఉంటుందని, అందులో ఆయన అభిప్రాయాలను చేర్చే అవకాశమే ఉండదని సీఎం స్టాలిన్ తేల్చి చెప్పారు. ప్రసంగంలోకి గవర్నర్ అభిప్రాయాన్ని చేర్చేలా అసెంబ్లీ రూల్స్ ఏవీ లేవన్నారు. ఆర్ఎన్ రవి ఉద్దేశపూర్వకంగానే గత కొన్నేళ్లుగా ఇలా చేస్తున్నారని సీఎం ఆరోపించారు. ఈవిధంగా చేయడం రాష్ట్ర అసెంబ్లీని అవమానించడమే అవుతుందన్నారు. అందుకే రాష్ట్రానికి గవర్నర్ అక్కరలేదనే వైఖరికి డీఎంకే కట్టుబడి ఉందని స్టాలిన్ చెప్పారు. గత సీఎంలు అన్నాదురై, కరుణానిధి కూడా ఇదే విధమైన వైఖరితో పనిచేశారన్నారు. తాను కూడా వారి బాటలోనే నడుస్తున్నట్లు పేర్కొన్నారు.

**గవర్నర్ ప్రసంగించినట్టుగానే నమోదు చేయిస్తాం : సీఎం**

"తమిళనాడు ప్రజల ఓట్లతో ఎన్నికైన మెజారిటీ ప్రభుత్వాన్ని గవర్నర్ గౌరవించి తీరాలి. ఆర్ఎన్ రవి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా వేదికల్లో విష ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీలోనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా గవర్నర్ మాట్లాడుతానంటే ఒప్పుకోం. గవర్నర్ వాకౌట్ చేసి వెళ్లిపోయినా ఆయన ప్రసంగం ఇంగ్లిష్ కాపీని అందరు ఎమ్మెల్యేల సిస్టమ్‌లలోకి అప్‌లోడ్ చేశాం. వారంతా దాన్ని చదువుకుంటారు. అందువల్ల గవర్నర్ ప్రసంగించినట్టుగానే అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌లో వివరాలను నమోదు చేయిస్తాం. దీనిపై అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించాం" అని సీఎం స్టాలిన్ వెల్లడించారు.

**తమిళనాడు స్పీకర్‌కు ఓంబిర్లా బర్త్‌డే విషెస్**

ఇక ఇదే సమయంలో మంగళవారం రోజు తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ ఎం అప్పావుకు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు. ఆయురారోగ్యాలు, సకల సంపదలు, సుఖ సంతోషాలతో కలకాలం జీవించాలి అంటూ అప్పావును ఓంబిర్లా విష్ చేశారు.

**రెండేళ్లలో మూడుసార్లు వాకౌట్**

గత రెండేళ్లలో ఈవిధంగా అసెంబ్లీలో ప్రసంగించకుండానే గవర్నర్ వాకౌట్ చేయడం ఇది మూడోసారి. 2024, 2025 సంవత్సరాల్లోనూ సభలో ఆర్ఎన్ రవి ప్రసంగించలేదు. గతేడాది కూడా సభలో జాతీయ గీతాలాపన చేయలేదనే కారణంతోనే ఆయన వాకౌట్ చేశారు. ఇక రాష్ట్రంలోని శాంతిభద్రతలు గాడి తప్పాయని ఆరోపిస్తూ అన్నా డీఎంకే ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. పార్టీ జనరల్ సెక్రటరీ ఎడప్పాడి కే పళనిస్వామితో కలిసి వారు అసెంబ్లీ ప్రవేశ ద్వారం వద్ద ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

# తండ్రి అలా... కూతురు ఇలా

**బెంగళూరు :** కర్నాటక సీనియర్ ఐపీఎస్, డీజీపీ రామచంద్రరావు రాసలీల వ్యవహారంపై సీఎం సిద్దరామయ్య సీరియస్ అయ్యారు. రామచంద్రరావును సస్పెండ్ చేస్తూ సమగ్ర విచారణకు ఆదేశించారు. ఎంక్వయిరీ ముగిసేవరకు సస్పెన్షన్ కొనసాగుతుందని సర్కార్ స్పష్టం చేసింది. అయితే.. ఇంకా దర్యాప్తు అధికారిని నియమించలేదని.. త్వరలో నియమిస్తామని కర్నాటక హోంమంత్రి పరమేశ్వర్ తెలిపారు.. ధనమాన ప్రాణాలు కాపాడాల్సిన పోలీసాఫీసర్రై ఉండి కూతురు వయసున్న అమ్మాయిలతో కులుకుతున్న రామచంద్ర రావు దర్టీ పిక్చర్ కెమెరాలకు చిక్కింది. ఒకసారి కాదు పలుమార్లు. ఆ కంటెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతోంది. కామఖాకీ అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కానీ రామచంద్రారావు మాత్రం తాను సుద్దపూస అంటున్నారు. ఆ వీడియోలన్నీ అవాస్తవాలంటూ పేర్కొన్నారట.. సాక్షాత్ హోంమంత్రి పరమేశ్వర్ కొలార్‌లో మీడియాకు ఈ ముచ్చట్ల చెప్పారు. డీజీపీ రామచంద్రారావు వ్యవహారం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారుతుందా? అన్న మీడియా ప్రశ్నకు పరమేశ్వర్ స్పందించారు. అందుకే కదా సస్పెండ్ చేశామన్నారు. విచారణకు ఆదేశించాం కానీ..ఇంకా ఎంక్వయిరీ ఆఫీసర్‌ను నియమించలేదన్నారు. విచారణ ముగిసి నివేదిక వచ్చాక చట్టప్రకారం తీసుకోవాల్సిన చర్యలు తీసుకుంటామని సెలవిచ్చారు మంత్రి పరమేశ్వర్. నటి రన్యారావుకు రామచంద్రారావు స్టెప్ ఫాదర్. గోల్డ్ స్మగ్లింగ్‌కు ఆమెను ప్రోత్సహించింది అతనేనని రామచంద్రారావుపై ఆరోపణలున్నాయి. ఇప్పుడు రామచంద్రారావు బ్లూ ఫ్లేమ్స్ ఇటు బయట అటు సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. ఒక్కసారి.. రెండుసార్లు కాదు పలుమార్లు అవే తుంటరి చేష్టలతో ఆయన కెమెరాకు చిక్కడం కర్నాటక రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. తన కూతురు వయస్సున్న అమ్మాయితో రొమాన్స్ చేస్తూ ఆయన దొరికిపోవడం సంచలనం రేపుతోంది. ముద్దులు.. కౌగిలింతలతో రెచ్చిపోయాడు డీజీపీ రామచంద్రారావు. పౌరహక్కులను కాపాడాలని ఆయన్ను సివిల్‌రైట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ డీజీపీగా కర్నాటక ప్రభుత్వం నియమిస్తే డర్టీ పిక్చర్‌తో ఇలా కాంట్రావర్సీ ఫ్రేమ్‌లోకి వచ్చారు రామచంద్రరావు..అయితే ఈ వివాదం నడుస్తుం డగా.. రామచంద్రరావు కుమార్తె రాన్యా రావు ఇప్పటికే జైలులో శిక్ష అనుభవిస్తుండటం గమనార్హం. గతేడాది రన్యారావు భారీ గోల్డ్ స్మగ్లింగ్ కేసులో పట్టుబడి బెంగళూరు జైలులో శిక్ష అనుభవిస్తోంది.. ఈ క్రమంలోనే తండ్రి రాసలీలల వ్యవహారం తెరపైకి రావడం కలకలం రేపింది..

**నాపై కుట్ర జరుగుతోంది..**

డీజీపీ రామచంద్రరావు తన కార్యాలయంలో కూర్చుని ఒక మహిళను ముద్దు పెట్టుకుంటున్న ప్రైవేట్ వీడియో వైరల్‌గా మారింది. ఐపీఎస్ అధికారి కుర్చీపై కూర్చుని ఒక మహిళను కౌగిలించుకుంటున్నట్లు కనిపిస్తోంది.. ఈ సంఘటన గోల్డ్ స్మగ్లింగ్ కేసులో అరెస్టయిన రన్యా రావు ఘటనకు ముందు జరిగిందని పేర్కొంటున్నారు. అతని కుమార్తె రన్యా రావు బంగారం స్మగ్లింగ్ కేసులో పోరాడుతుండగా.. అతని సవతి తండ్రి లైంగిక కార్యకలాపాలకు సంబంధించిన వైరల్ వీడియో ఒక్కసారిగా పోలీస్ డిపార్ట్‌మెంట్ లో సంచలనానికి దారితీసింది. యూనిఫాంలో ఉన్న మహిళలతో తాను సరసాలాడుతున్నట్లు వైరల్ అవుతున్న వీడియోను ఐజీపీ రామచంద్రరావు ఖండించారు. ఇది తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి ంఎ ఉపయోగించి సృష్టించబడిన నకిలీ వీడియో అని పేర్కొన్న ఆయన.. మీడియా అడిగిన ప్రశ్నలకు సరిగా సమాధానం ఇవ్వలేదు.. "ఇది నా ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఒక క్రమబద్ధమైన కుట్ర" అని ఆయన అన్నారు. గతంలో, దుబాయ్ నుండి అక్రమ బంగారం స్మగ్లింగ్ కేసులో నటి రన్యా రావు అరెస్టు తర్వాత, ఆమె సవతి తండ్రి డిజిపి రామచంద్ర రావు పేరు కూడా ఈ కేసులో చిక్కుకున్నారు.. విమానాశ్రయంలో నటి రన్యాకు ఇచ్చిన ప్రోటోకాల్ పై కర్ణాటక హోం శాఖ దర్యాప్తునకు ఆదేశించింది. బంగారు స్మగ్లింగ్ కేసులో రామచంద్ర రావు కూడా ఉన్నారా? దుబాయ్ నుండి బెంగళూరుకు బంగారాన్ని రవాణా చేస్తున్నప్పుడు ప్రోటోకాల్ దుర్వినియోగంలో ఆయన ప్రమేయం ఉందా అనే దానిపై దర్యాప్తునకు ఆదేశించారు.

**రామచంద్రరావు ఎవరు?..**

కె. రామచంద్రరావు కర్ణాటక కేడర్ కు చెందిన ఐపీఎస్ అధికారి, గతంలో కర్ణాటక రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ కు అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ంఆఉఖ), మేనేజింగ్ డైరెక్టర్ (ఓఆ) గా పనిచేశారు. 2023 లో, ఆయన ఆఉఖ గా, కర్ణాటక రాష్ట్ర పోలీస్ హౌసింగ్ అండ్‌న్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ కు ఛైర్మన్, ఓఆ గా పదోన్నతి పొందారు. తరువాత ఆయన పౌర హక్కుల అమలు డైరెక్టరేట్ కు ఆఉఖ గా నియమితులయ్యారు. ఆయన సవతి కూతురు రన్యా రావుకు సంబంధించిన బంగారం అక్రమ రవాణా కేసుకు సంబంధించి పోలీసు అధికారాలను దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై మార్చి 2025 లో ఆయనను తప్పనిసరి సెలవుపై పంపారు.

**'హోం శాఖకు ఘోర అవమానం'..**

రామచంద్రరావు రాస లీల వైరల్ వీడియోలో ప్రమేయం ఉన్న అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని మాజీ హోం మంత్రి అరగ జ్ఞానేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రామచంద్రరావు గతంలో కూడా ఇలాగే ప్రవర్తించారు. అయినప్పటికీ ఆయన ఆ శాఖలోనే కొనసాగారు. కార్యాలయంలో మహిళలతో దురుసుగా ప్రవర్తించడం హోం శాఖకు తీవ్ర అవమానమని ఆయన అన్నారు.

## ఢిల్లీ ప్రజలకు గుడ్‌న్యూస్

**ఢిల్లీ :** దేశ రాజధాని వాసులకు వాసులకు ఎయిర్ క్వాలిటీ మెనేజ్‌మెంట్ శుభవార్త తెలిపింది. అక్కడి వాయికాలుష్య తీవ్రత గతంతో పోలిస్తే కొంతమేర తగ్గినట్లు పేర్కొంది. దీంతో గ్రేడ్-4 నేపథ్యంలో విధించే కఠిన ఆంక్షలకు తాత్కాలిక సడలింపు ఇస్తున్నట్లు పేర్కొంది. ఢిల్లీ నగరం తీవ్రమైన గాలికాలుష్య సమస్యతో సతమతమవుతున్న సంగతి తెలిసిందే. గాలి నాణ్యత గత ఆదివారం 440కి చేరుకొని అత్యంతప్రమాదర స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో గ్రేడ్-4కు విధించే కఠిన ఆంక్షలు విధిస్తూ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ రోజు ఉదయం గాలినాణ్యత 378గా నమోదైంది. దీంతో ఆంక్షలకు తాత్కాలిక సడలింపు ఇచ్చింది. అయితే గ్రేడ్-4 ఆంక్షల సమయంలో నగరంలో కఠిన ఆంక్షలు ఉంటాయి. నిర్మాణ రంగ కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోతాయి. అత్యవసరమైతే తప్ప డీజిల్ ట్రక్కులను నగరంలోకి అనుమతించరు. జనరేటర్లతో నడిచే పరిశ్రమలను తాత్కాలికంగా నిలిపివేస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ సిపారసు చేస్తారు. కాగా సాధారణ సమయంలోనే వాయు కాలుష్యం అధికంగా ఉండే ఢిల్లీలో శీతాకాలంలో దాని ప్రభావం మరింత అధికంగా ఉంటుంది.

## సత్యం కుంభకోణం మరోసారి తెరపైకి..

**రామలింగరాజు సహా 213 మందికి ఈడీ కోర్టు నోటీసులు**

**ముంబై :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను, దేశ కార్పొరేట్ రంగాన్ని కుదిపేసిన సత్యం కంప్యూటర్స్ కుంభకోణం మరోసారి వార్తల్లోకి వచ్చింది. ఈ స్కామ్‌తో ముడిపడి ఉన్న జన్వాడ భూముల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రత్యేక కోర్టు.. సత్యం వ్యవస్థాపకుడు బైర్రాజు రామలింగరాజు, ఆయన కుటుంబ సభ్యులు నందిని రాజు, తేజ రాజులతో పాటు మొత్తం 213 మందికి నోటీసులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఈడీని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో ఏ-153గా ఉన్న శతభిష కంపెనీలో డైరెక్టర్‌గా పనిచేసిన అభినవ్ అల్లాడి (ఏ-12) అనే వ్యక్తి ఇటీవల ఈడీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో ఈ వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది. జన్వాడ భూముల కొనుగోళ్లలో జరిగిన మోసపూరిత లావాదేవీల గురించి తనకు పూర్తి సమాచారం తెలుసని, తన వాంగ్మూలాన్ని సాక్షిగా నమోదు చేసుకోవాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. సత్యం స్కామ్ ద్వారా వచ్చిన వేల కోట్ల రూపాయలను హైదరాబాద్ శివార్లలోని విలువైన భూముల కొనుగోలుకు మళ్లించారని ఆయన తన పిటిషన్‌లో ఆరోపించారు. ప్రధానంగా, శంషాబాద్ సమీపంలోని జన్వాడ గ్రామ పరిధిలో సర్వే నంబర్లు 306 నుంచి 316 మధ్య ఉన్న సుమారు 90 ఎకరాల భూమిని శతభిష కంపెనీ, దాని డైరెక్టర్లు మోసపూరితంగా కొనుగోలు చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ భూముల ప్రస్తుత మార్కెట్ విలువ రూ.5,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కొందరు ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులతో కుమ్మక్కై, రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి బినామీ లావాదేవీలకు పాల్పడ్డారని ఆరోపించారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (ఖఓఓం) ప్రకారం ఈ భూములను నేరపూరిత ఆస్తులుగా గుర్తించాల్సి ఉన్నప్పటికీ, ఈడీ అధికారులు కొందరితో కుమ్మక్కై అలా చేయలేదని వాదించారు. ఈ మోసంలో తాను కూడా బాధితుడినేనని, అసలు భూ యజమానులతో ఒప్పందాలు చేసుకుని తాను కూడా నష్టపోయానని అభినవ్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆయన వాదనలు విన్న న్యాయస్థానం, ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. 2009లో వెలుగుచూసిన సత్యం కంప్యూటర్స్ కుంభకోణంలో కంపెనీ ఖాతాలను తారుమారు చేసి, షేర్ల ధరలను కృత్రిమంగా పెంచి రామలింగరాజు భారీ మోసానికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ కేసులో ఆయనకు జైలు శిక్ష కూడా పడింది. ఇప్పుడు జన్వాడ భూముల రూపంలో ఈ కేసు మళ్లీ తెరపైకి రావడం సర్వత్రా ఆసక్తిని రేపుతోంది.

## భారత్‌లోకి పాకిస్థాన్ ఎయిర్‌లైన్స్ లలోగో బెలూన్- భద్రతాసంస్థలు అలర్ట్




పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్ (పీఐఏ) లోగో కలిగిన విమానం ఆకారపు బెలూన్ హిమాచల్‌ప్రదేశ్‌లో కలకలం రేపింది. కులు జిల్లా బష్లా గ్రామంలోని ఓ రైతు పొలంలో పాకిస్థాన్ విమానయాన గుర్తుతో ఒక అనుమానాస్పద బెలూన్ కనిపించింది. దీంతో భయాందోళనలకు గురైన స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన పోలీసులు అక్కడకి చేరుకుని ఆ బెలూన్ స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బష్లా గ్రామంలోని రజనీ అనే మహిళా రైతు తన పొలంలో బెలూన్‌ను మొదటగా చూశారు. దీనిని చూసి భయపడిన ఆమె గ్రామ సర్పంచ్ జోగింద్ర ఠాకూర్‌కు సమాచారమిచ్చారు. దీంతో ఆయన ఈ విషయాన్ని పోలీసులకు చెప్పడంతో, వారు దాన్ని ఎవరూ తాకవద్దని ప్రజలను అప్రమత్తం చేశారు. వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని బెలూన్‌ను స్వాధీనం చేసుకుని దానిపై విచారణ చేపట్టారు. ఆ బెలూన్‌ను పరిశీలించిన పోలీసులు దానిపై 'పీఐఏ' లోగోతో పాటు ఉర్దూ, ఇంగ్లిష్‌లో 'ఎస్‌జీఏ' అని రాసి ఉన్నట్లు వివరించారు. అయితే, ఇలా జరగడం ఇదే మొదటి సారి కాదని, గత కొన్నేళ్లుగా, జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ లోగోతో ఉన్న బెలూన్లు లభించాయని పోలీసులు వెల్లడించారు. కాగా, ఇప్పటి వరకూ ఆ బెలూన్లు ఎలా వస్తున్నాయి? వాటి వెనుక ఉన్న ఉద్దేశమేంటి? అనేది తెలియడం లేదని చెబుతున్నారు. ఈ విషయాన్ని తాము అంత తేలికగా తీసుకోబోమని, తీవ్రంగా పరిగణిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దీనిపై కులు సూపరింటెండెంట్ మదన్ లాల్ కౌశల్ మీడియాతో మాట్లాడారు. "మేము స్వాధీనం చేసుకున్న బెలూన్‌పై ఇప్పటి వరకు జరిపిన దర్యాప్తులో ఎలాంటి చిప్‌గానీ, గూఢచారానికి సంబంధించిన ఇతర అనుమానాస్పద పరికరాలు ఆ బెలూన్‌లో లభించలేదు. దీని గురించి సమగ్ర దర్యాప్తు జరుపుతున్నాం. ప్రజలకు ఏవైనా అనుమానాస్పద వస్తువులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశాం" అని ఆయన వివరించారు.

**మైనర్లను గూఢచర్యానికి ప్రేరేపిస్తూ**

అంతకుముందు ఇటీవల పాకిస్థాన్‌కు చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐ కోసం గూఢచర్యం చేస్తున్న 15 ఏళ్ల బాలుడిని పఠాన్‌కోట్ పోలీసులు అరెస్ట్ చేశారు. భారత్‌కు చెందిన మైనర్లతో గూఢచర్యం నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి ఐఎస్ఐ ఏజెంట్లు కుట్ర పన్నినట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు. ఇందులో భాగంగా జమ్మూకశ్మీర్, పంజాబ్, హరియాణాకు చెందిన పలువురు మైనర్లను ట్రాప్ చేసి, ఉగ్రవాదం వైపు ఆకర్షితులయ్యేలా వారు ప్రేరేపిస్తున్నారని వివరించారు. ఇప్పటివరకు హరియాణా, పంజాబ్‌కు చెందిన 12 మంది, జమ్మూకశ్మీర్‌కు చెందిన 25 మంది మైనర్లను ఐఎస్ఐ ఏజెంట్లు ట్రాప్ చేసినట్లు గుర్తించామని తెలిపారు. వారి కదలికలపై దర్యాప్తు బృందాలు నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు. వీరంతా 14 నుంచి 17 ఏళ్లలోపు వారేనన్నారు. మొదట పాక్ హ్యాండ్లర్లు మైనర్ల ఫోన్‌లకు లింక్‌లు పంపిస్తున్నారని, వాటిని క్లిక్ చేయగానే వారి ఫోన్‌లను క్లోన్ చేస్తున్నారని చెప్పారు. వారి ఫోన్లు క్లోన్ చేసి ఉండడంతో బాలురు తమ ఫోన్‌లలో సేవ్ చేసే కంటెంట్‌ను వారి ప్రమేయం లేకుండానే హ్యాండ్లర్లు సేకరిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న బాలుడి ఫోన్‌ను స్కాన్ చేయగా అతడు పాక్‌కు చెందిన ఐఎస్ఐ ఆధారిత ఏజెన్సీలు, ఉగ్రవాద గ్రూపుల నిర్వాహకులతో పలుమార్లు సంప్రదింపులు జరిపినట్లు తేలిందని చెప్పారు. వారి సూచనల ఆధారంగా అతడు సైనిక స్థావరాల వీడియోలను చిత్రీకరిస్తున్నట్లు, భద్రతా కాన్వాయ్‌ల కదలికలను లీక్ చేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. ఐఎస్ఐ ఏజెంట్లతో సంప్రదింపుల కోసం అతడు ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లను కూడా వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటువంటి ప్రమాదకర ముఠాల చేతిలో పడకుండా పిల్లలను రక్షించాలంటే, తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని పోలీసులు సూచించారు.

# స్కూల్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం







"డ్రగ్స్ వద్దు -క్రీడలు ముద్దు"
సిఐ శశిధర్ రెడ్డి

**మందమర్రి,జనవరి20(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం పాఠశాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించారు. నజీర్ సౌండ్స్ ఆధ్వర్యంలో అంజనీ పుత్ర ఎస్టేట్స్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సిఐ శశిధర్ రెడ్డి,ఎస్సై రాజశేఖర్,లు పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు.ఈ పోటీల్లో మొత్తం 9పాఠశాలలు పాల్గొన్నాయి.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... విద్యార్థులలో శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంచడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అనంతరం నజీర్ సౌండ్స్ టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ. ముఖ్యంగా యువత డ్రగ్స్ వంటి అలవాట్లకు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి నిర్వాహక కమిటీ సభ్యులు సమీర్,గుల్షన్,హనీఫ్, వినయ్, రాజు, ఖలీల్,హబీబ్ చంటి,శశిలు భాగస్వాములయ్యారు.

### భగాయత్ లో అభివృద్ధి పనులకై కదిలిన యంత్రాంగం.!
### లేఅవుట్ లో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డితో కలిసి అధికారుల పర్యటన..
### హెచ్ఎండీఏ కమిషనర్ ను పరమేశ్వర్ రెడ్డి కలువడంతోనే కదిలిన యంత్రాంగం..
### రూ.10 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్,రూ.3 కోట్లతో కమ్యూనిటీ హాల్,మరియు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు..

ఉప్పల్,జనవరి20(సూర్యరేఖ) ఉప్పల్ భగాయతులో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఇదే కాకుండా ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అభివృద్ధి పనులకు మోక్షం లభించనుంది. హెచ్ఎండిఏ లేఅవుట్ లో వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ,హెచ్ఎండిఏ అధికారులు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి పర్యటించారు.లేఅవుట్ లోని వీధులలో విస్తృతంగా తిరిగారు.దీనికంతటికి ప్రధాన కారణం సోమవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫ్ రాజ్ అహ్మద్ కలిసి లేఅవుట్ లోని సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు రహదారుల మరమ్మతులు,తదితర అంశాలను గురించి వివరించడమే.దీంతో హెచ్ఎండీఏ వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో భగాయత్ లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి,తో కలిసి కాలనీలలో విస్తృతంగా తిరుగుతూ కాలనీ వాసుల సమక్షంలోనే పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి సకాలంలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టుగా అధికారులు తెలిపారు.ఈలోపు రహదారుల మరమ్మతు పనులను చేయించనున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డి.ఈ.సత్యప్రసాద్,ఏ.ఈ.వెంకటేష్, జిహెచ్ఎంసి డి.ఈ.వెన్నెల్ గౌడ్,ఏ.ఈ.రాజ్ కుమార్,ఎలక్ట్రిక్కల్ డి.ఈ.అనిత,సానిటేషన్ ఏ.ఈ. పుష్పలత,ఉప్పల్ బాగాయత్ కాలనీ సభ్యులు శ్రీనివాస్ రావు,సుధాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి రాంచందర్ రెడ్డి,వంశీదర్ రెడ్డి,సూర్యగోపాల్,శ్రీపతి రావు,ఈగ సంతోష్ ముదిరాజ్,నిధనకవి సుధాకర్,పూజల ప్రభాకర్,సోమ్ జంగయ్య,సల్లా ప్రభాకర్ రెడ్డి,విప్లవ్ రెడ్డి,బండారి శ్రీనివాస్ గౌడ్,సచిత్, రవీందర్ రావు,చారి విజయ్,చంద్రశేఖర్ రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి,రంగనాథ్,అంజి రెడ్డి, అర్షద్,మహేష్ ,మూర్తి,వినయ్,దుర్గ ప్రసాద్, నవీన్,దేవేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

### నగరం గ్రామంలో మొదటి గ్రామసభ..

నిజాంపేట,జనవరి20(సూర్యరేఖ) మండల పరిధిలో నగరం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ పాలక వర్గం ఏర్పాటు అయిన తర్వాత మొదటి గ్రామసభ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసమావేశంలో విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీకి సంబంధించిన అంశాలపై చర్చించారు.అలాగే విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేసి గ్రామంలో ఆడపిల్ల జన్మించినట్లయితే 2016 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ ఒక చందనపు మొక్కను తన స్వంత నిధులతో అందిస్తామని గ్రామస్తులకు గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీలసురేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,ఉపసర్పంచ్ నాజం,పాలక వర్గం సభ్యులు, గ్రామస్థాయి అధికారులు,మాజీ సర్పంచ్ గేమ్సింగ్, మాజీ ఎంపీటీసీ రవి,ఉప్పలయ్య,గుగ్లోత్ దేవేందర్, పాత్లోత్ బాబు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల చుట్టూ వరుస వివాదాలు



**హైదరాబాద్ :** రకరకాల ఆరోపణలు.. రకరకాల వివాదాలు.. తెలంగాణ మంత్రుల చుట్టూ కనిపిస్తున్న పరిణామాలు ఇవే.! ఇవిప్పుడు మరింత రచ్చకెక్కాయా అనే చర్చ పొలిటికల్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. దీంతో తెలంగాణ రాజకీయం పొగలు కక్కుతోంది. మంత్రుల మధ్య విభేదాలు, వివాదాలు.. ఉన్నతాధికారులకు శాపంగా మారుతున్నాయా? మంత్రుల తీరుపై నిఘా పెట్టిన సీఎం రేవంత్.. పూర్తి స్థాయిలో ఆరా తీయడం స్టార్ట్ చేశారా? అసలేం జరుగుతోంది..జూపల్లి నుంచి ఇప్పుడు భట్టి వరకు.. తెలంగాణలో మంత్రుల చుట్టూ వరుస వివాదాలు కనిపిస్తున్నాయ్. మరికొందరు మంత్రులపై వినిపిస్తున్న ఆరోపణలు.. ఇంకొందరు మంత్రుల మధ్య కనిపిస్తున్న విభేదాలు.. తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తున్నాయ్. ఈ పరిణామాలు సీఎం రేవంత్‌కు కొత్త తలపోటుగా మారుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ మధ్యే ఓ మంత్రిపై కథనం ప్రసారం కావడం..తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా కాక పుట్టించగా.. ఇప్పుడు ఆ వివాదం కొత్త మలుపు తీసుకుంది. బొగ్గు గనుల వ్యవహారం తెరమీదకు వచ్చింది. మంత్రుల మధ్య విభేదాలకు, లీక్‌లకు కూడా.. బొగ్గు బ్లాక్‌ల వ్యవహారమనే గుసగుసలు వినిపించడం.. కథనాలు రావడంపై ఇప్పుడు తెలంగాణలో కొత్త చర్చ మొదలైంది. ఇది అటు తిరిగి.. డిప్యూటీ సీఎం భట్టి టార్గెట్ అయ్యేలా చేసింది. దీంతో ఆయన స్ట్రాంగ్‌గా రియాక్ట్ అయ్యారు. ఆ గనుల కోసం కొత్తగా టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు.ఇప్పుడు డిప్యూటీ సీఎం మాత్రమే కాదు.. గతంలో మరికొందరు మంత్రుల చుట్టూ ఇలాంటి ఆరోపణలు, వివాదాలే వినిపించాయ్. సీనియర్ ఐఏఎస్ సయ్యద్ అలీ ముర్తజా రిజ్వి, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్య వివాదం.. అప్పట్లో తెలంగాణ రాజకీయాల్లో కాక పుట్టించింది. రిజ్వి తన ఆదేశాలు పట్టించుకోవడం లేదని ఆరోపించిన జూపల్లి.. స్వయంగా ఓ లేఖ రాయడం అప్పట్లో కలకలం రేపింది. ఆ తర్వాత ఈ ఎపిసోడ్‌లో ట్విస్టుల మీద ట్విస్టులు కనిపించాయ్.రిజ్వి వీఆర్ఎస్ ఆమోదించొద్దంటూ సీఎస్‌తో పాటు సీఎంకు జూపల్లి మరో లేఖ రాయడం.. విభేదాలను మరింత బహిర్గతం చేసినట్లు అయింది. ఇక అటు మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలు.. ఆ తర్వాత జరిగిన పరిణామాలు.. హస్తం పార్టీలో కొద్దిరోజుల కింద క్రియేట్ చేసిన తుఫాన్ అంతా ఇంతా కాదు.
సీఎం రేవంత్, సలహాదారు నరేందర్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు..
మాజీ ఓఎస్డీ కోసం టాస్క్‌ఫోర్స్ పోలీసులు వెళ్లినప్పుడు.. సురేఖ కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలు అప్పట్లో కలకలం రేపాయ్. సీఎం రేవంత్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి.. తన తల్లిదండ్రులపై కుట్ర చేస్తున్నారంటూ సుస్మిత ఘాటు విమర్శలు చేశారు. కొండా సురేఖ, మురళికి ఏం జరిగినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దీంతో ఇటు కాంగ్రెస్ పార్టీలో.. అటు అధికారవర్గాల్లో తీవ్ర దుమారం రేగింది. ఈ పరిణామాల మధ్య జరిగిన కేబినెట్ భేటీకి కూడా సురేఖ దూరంగా ఉండడం.. విభేదాలను మరింత స్ట్రాంగ్ చేసింది.ఆ తర్వాత కొండా సురేఖ స్వయంగా సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. దీనికి ముందు.. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటికి.. దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ మధ్య వివాదాలతో.. జరిగిన రచ్చ అంతా ఇంతా కాదు. ఇద్దరు మంత్రుల పంచాయితీ ఢిల్లీ హైకమాండ్ వరకు వెళ్లింది.ఇక మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలతో.. మంత్రి పొంగులేటికి విభేదాలు ఎప్పటి నుంచో కొనసాగుతున్నాయ్. చివరికి ఓ ప్రభుత్వ భూమి విషయంలో కోర్టులో పిటిషన్ వేసే వరకు వెళ్లింది పంచాయితీ. ఇలా ఒకదాని తర్వాత ఒకరు వివాదాలు తెరమీదకు వస్తుంటే.. ఒకరి తర్వాత ఒకరిపై వరుసగా ఆరోపణలు వినిపిస్తున్నాయ్. కట్ చేస్తే ఎక్కడో పుట్టిన వివాదం.. రకరకాల మలుపులు తిరిగి.. బొగ్గు గనుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చింది. ఈ వ్యవహారంలో డిప్యూటీ సీఎం భట్టి చుట్టూ ఆరోపణలు వినిపించగా.. సీఎం రేవంత్ సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు.వరుస వివాదాలు, ఆరోపణలు.. ప్రతిపక్షానికి ఆయుధంగా మారి.. పార్టీని ఇరుకున పెట్టేలా కనిపిస్తున్నాయ్. దీంతో సీఎం రేవంత్ వీటిపై నజర్ పెంచినట్లు తెలుస్తోంది. ప్రతీ వ్యవహారంపై పూర్తి స్థాయిలో ఆరా తీస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇక అటు మంత్రులపై వచ్చే ఆరోపణలకు వివరణ కావాలంటే.. తనను అడగాలంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తోంది.

## ధనికుల కోసం పార్టీల వెతుకులాట

**వరంగల్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలు కాసులున్నోళ్లకే కౌన్సిలర్ టికెట్ ఇవ్వడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇందుకోసం ధనికులను గుర్తించి వార్డుల వారీగా అభ్యర్థులను ఎంపిక చేయడానికి కసరత్తు మొదలెట్టినట్లు విస్తృతంగా ప్రచా రం సాగుతోంది. ఇంతకాలం పార్టీ జెండాలు మోసిన సామాన్య కార్యకర్తలకు, నాయకులకు పైసల్లేవనే సాకు తో టిక్కెట్ ఇవ్వకుండా 'మొండి చెయ్యి' చూపిస్తూ, పోటీకి నిలబెట్టేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదనే విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి.చిన్న మున్సిపాలిటీలో అయితే కనీసం 15 లక్షల నుండి 20 లక్షల రూపాయలు ఖర్చు చేసే స్తోమత ఉన్న వారికే టిక్కట్ల కేటాయింపులో మొదటి ప్రా ధాన్యం ఇస్తున్నారనే విమర్శలు వస్తున్నా యి. ఇక రిజర్వేషన్ల ప్రకారం ఆయా వార్డు కౌన్సిలర్ పదవితోపాటు మున్సిపల్ చైర్ప ర్సన్ పదవికి ఎన్నికకు రెండు నుంచి మూ డు కోట్లకు తక్కువ కాకుండా ఖర్చు పెట్టే వారిని తెరపైకి తెస్తున్నారు.రాజకీయాల్లో ఇప్పటివరకు ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్న వారికి రిజర్వేషన్ల కారణంగా పూ ర్తి చేసే అవకాశం లేని నేతలు తమ స్నే హితులు, బంధు వర్గాన్ని ఎన్నికల బరిలో నిలపడానికి ప్రయత్నాలు మొదలెట్టారు. డబ్బులు ఖర్చు పెట్టే స్థోమత ఉండి రిజర్వేషన్లు అనుకూలంగా ఉన్నవారికి పార్టీల నేత లు అన్ని మేము చూసుకుంటాం.. గెలిపించి పదవిలో కూర్చోబెడతామంటూ 'గాలం' వే స్తున్నట్లు ప్రచారం సాగుతుంది.ఉమ్మడి వ రంగల్ జిల్లాలో 12 మున్సిపాలిటీల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. మేడారంలో నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్లో ఎంత వీలైతే అంత తొందరగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడంతో మున్సిపల్ ఎ న్నికల నోటిఫికేషన్ ఏ క్షణంలోనైనా రావచ్చనే సంకేతాలు వెలువడ్డాయి. దీనితో అధి కార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, వామపక్ష, ఇతర రాజకీయ పార్టీలు మున్సిపల్ ఎన్నికల సంగ్రామంలో విజయం సా ధించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నాయి.ఆర్థిక, అంగ బలం, రాజకీయ చతురత కలిగిన నేతలను, గెలుపు గుర్రాలను గుర్తిస్తూ ఎన్నికల బరిలో నిలపడానికి శ్రీకారం చుట్టాయి.

## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం..




**మందమర్రి,జనవరి20(సూర్యరేఖ)** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం అని, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోత్ నీలయ్య కోరారు. మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన ఎస్ కె ఫాతిమాకు మంజూరైన రూ ల్.30 వేల చెక్కును స్థానిక నాయకులతో కలిసి మంగళవారం చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి వర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాచకొండ కమల మనోహర్ రావ్, పెద్దపల్లి చంద్రకళ,ఆసంపల్లి రాజయ్య,వార్డు సభ్యులు ఎండి షబ్బీర్, నాయకులు రేషవేణి లింగయ్య,అఫ్రోజ్,ఎగుడ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారి (జిపిఓ) మండల కార్యవర్గం ఎన్నిక

మండల అధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**దామరగిద్ద,జనవరి20 (సూర్యరేఖ):**దామరగిద్ద మండలంలో మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పాలన అధికారులు అందరూ కలిసి నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కమిటీలో అధ్యకులుగా శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా యూ.యాదయ్య,ఉపాధ్యక్షులుగా గోవర్ధన్ యాదవ్,కోశాధికా రిగా రాములను ఎన్నుకున్నారు.ఈ నూతన కమిటీని మండల తహశీల్దార్ అభినందించారు.

## బొగ్గు పెన్షనర్ల పెన్షన్ పెంపుకోసం తిరిగి మరో ఉద్యమం

ఆసరా పెన్షన్ కంటే బొగ్గు పెన్షనర్ల పెన్షన్ తక్కువ

**మందమర్రి,జనవరి20(సూర్యరేఖ)** బొగ్గు పెన్షనర్ల పెన్షన్ పెంపు కోసం మరో ఉద్యమాన్ని మరల ప్రారంభించాలని ఆలిండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసిఈ),ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ పెన్షనర్స్ (ఏఐసిపిఏ) సభ్యులు పిలుపునిచ్చారు.ఆలిండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసిఈ), ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ పెన్షనర్స్ (ఏఐసిపిఏ)ల సంయుక్త వర్చువల్ సమావేశం జనవరి 18న నిర్వహించగా,ఈ సమావేశానికి సుమారు 100మంది సభ్యులు హాజరయ్యారు.ఈ సమావేశానికి ఆర్బి మాథుర్ అధ్యక్షత వహించగా, ఏఐఏసిఈ ఉపాధ్యక్షుడు ఎస్ఎన్ సింగ్ సహ-అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ. ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్ కంటే వెలుగులు అందించిన బొగ్గు పెన్షనర్ల పెన్షన్ తక్కువగా ఉండటం నిరుత్సాహానికి గురి చేస్తుందని, బొగ్గు పెన్షనర్ల పెన్షన్‌ను పెంచడం కోసం ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించామని స్పష్టం చేశారు.అదేవిధంగా 1948 నాటి కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ చట్టానికి సంబంధించిన ముసాయిదా సవరణ బిల్లును వీలైనంత త్వరగా పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.పెన్షన్ అనేది పెన్షనర్ల చట్టబద్ధమైన హక్కుఅని,సిఎంపిఎఫ్ఓ కేవలం నిధులకు సంరక్షకుడు మాత్రమేనని పునరుద్ఘాటించారు. సంఘం ప్రధాన కార్యదర్శి,కన్వీనర్ పికె సింగ్ రాథోర్ మాట్లాడుతూ...పెన్షన్ పెంపు సాధ్యం కాకపోతే, మొత్తం నిధిని పెన్షనర్లకు తిరిగి చెల్లించాలన్నారు. సవరించిన పిపిఓల జారీలో జాప్యం, సిపిఆర్ఎంఎస్ఈ కింద వైద్య క్లెయిమ్‌ల పరిష్కారంలో విపరీతమైన ఆలస్యం,జాబితాలో ఉన్న ఆసుపత్రులపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి మార్చి,2026లో తాల్చేర్, కొత్తగూడెం,న్యూఢిల్లీలో ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు.పెన్షన్ పెంపు ఉద్యమానికి మద్దతు ఇవ్వడానికి కేంద్ర కార్మిక సంఘాలు,కోలిండియా,సింగరేణి యొక్క ఇతర సంస్థలను సైతం సంప్రదించాలని నిర్ణయించామన్నారు.బొగ్గు పెన్షనర్ల చట్టబద్ధమైన డిమాండ్లపై తక్షణమే సానుకూల చర్యలు తీసుకోవాలని దేశ ప్రభుత్వాన్ని,కోల్ ఇండియా లిమిటెడ్, సిఎంపిఎఫ్ఓ లను కోరారు.లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.పికె సింగ్ రాథోర్ మాట్లాడుతూ...జంతర్ మంతర్ ఢిల్లీలో జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణతో పాటు ఇతర రాష్ట్రాల పార్లమెంటు సభ్యులను ఆహ్వానించుటకు నిర్ణయం తీసుకున్నామన్నారు.28 సంవత్సరముల నుండి పెన్షన్ పెంచుటకు ఎలాంటి చర్య తీసుకోకపోవడం పట్ల పెన్షనర్లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని,అనునిత్యం పెరుగుతున్న అన్ని రకాల వస్తువుల ధరలు,వైద్య ఖర్చులు భరించలేక బ్రతుకు భారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయామై రాష్ట్రపతి,ప్రధానమంత్రి,బొగ్గు శాఖ మంత్రి, బొగ్గు కార్యదర్శి,కోల్ ఇండియా చైర్మన్, సింగరేణి చైర్మన్,బొగ్గు గనుల భవిష్యత్తు నిధి కమిషనర్ లకు ఎన్నిసార్లు విన్నవించిన కనికరం చూపడం లేదని ఆరోపించారు.ఈ ధర్నా కార్యక్రమానికి సింగరేణి నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కాప్ర,హైదరాబాద్ అధ్యక్షుడు దండంరాజు రామచందర్ రావు కోరారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

## మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్






**మెదక్,జనవరి20(సూర్యరేఖ)** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మెదక్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు.ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు.దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. అగ్నిమాపక శకటం అందుబాటులో ఉండాలని ఫైర్ డిపార్ట్మెంట్ వారికి అంబులెన్స్ ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్,అదనపు ఎస్పి మహేందర్,డిఆర్ఓ భుజంగ రావు,మెదక్ ఆర్డిఓ రమాదేవి,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కుల్సుంపురా నూతన పోలీస్ ఇన్స్పెక్టర్,గా రాములు



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి20(సూర్యరేఖ)**కుల్సుంపురా ఇన్స్పెక్టర్,గా రాములు నియమితులయ్యారు.మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ పనిచేసిన ఇన్స్పెక్టర్ హెడ్ క్వాటర్ కు బదిలీ కావడంతో బదిలీపై కుల్సుంపురా నూతన పోలీస్ ఇన్స్పెక్టర్,గా రాములు ఇక్కడకు రావడం జరిగింది.బాధ్యతలు స్వీకరించిన సీఐని కుల్సుంపురా ఎస్ఐ,లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రజల రక్షణకోసం నిరంతరం పనిచేస్తానన్నారు.అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్ ను కలిసిన నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,జనవరి20(సూర్యరేఖ)**మల్లాపూర్ వార్డు కార్యాలయంలో నాచారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్ ని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మంగళవారం కలిశారు,వినతి పత్రాల ఆధారంగా మల్లాపూర్ డివిజన్లో ఉన్న సమస్యలు,పెండింగ్ పనులపై విస్తృతంగా చర్చించడం జరిగింది.అదేవిధంగా మల్లాపూర్ ఏ.ఈ.సూరజ్ ని కలిసి, కె.ఎల్.రెడ్డినగర్, ఎస్.వి.నగర్ కాలనీల్లోని పార్కులు, ఓపెన్ జిమ్స్ అభివృద్ధి పనులపై వివరంగా చర్చించారు,ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల సహకారంతో సత్వర చర్యలు తీసుకునేలా విజ్ఞప్తి చేయడం జరిగింది.

## 24న బాలాపూర్ ధర్మరక్షణ సభను జయప్రదం చేదాం..భారీగా తరలిరండి

**భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గంజి రఘునాథ్**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి20(సూర్యరేఖ)** రోహింగ్యాల వల్ల ఎదురవుతున్న భద్రతా పరమైన సవాళ్లపై గళమెత్తి 24న బాలాపూర్ లో నిర్వహించనున్న ధర్మరక్షణ సభను జయప్రదం చేదాం..భారీగా తరలిరండి అని భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గంజి రఘునాథ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో గంజి రఘునాథ్ మాట్లాడుతూ...అక్రమ వలసదారులైన రోహింగ్యాల వల్ల ఎదురవుతున్న భద్రతా పరమైన సవాళ్లపై గళమెత్తనున్నట్టు వారు తెలిపారు.రోహింగ్యాలు అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేలుడు పదార్థాలతో వారికి సంబంధాలు ఉన్నాయనే అనుమానాలపై చర్చించి,హైదరాబాద్ లో అక్రమంగా నివాసం ఉంటున్న రోహింగ్యాలపై రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే ఈ సమస్యను పార్లమెంటులో చర్చించాలని,అన్ని రాజకీయ పార్టీల నేతలను కూడా కోరనున్నామని అన్నారు. అక్రమ వలసదారులైన రోహింగ్యాల గుర్తించి వారిని వారి దేశాని పంపాలని గంజి రఘునాథ్ డిమాండ్ చేశారు.

## జోనల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డికి సత్కరించిన దేవర వంశీ బృందం



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి20(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు విషయమై అబిడ్స్ లోని మున్సిపల్ భావన సముదాయంలో గోల్కొండ జోనల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డిని భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పార్టీ సీనియర్ నాయకులు అనిల్,బాబు రావు,ల బృందంతో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సమస్యలను వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ...డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం నిరంతరం శ్రమిస్తున్నామని,గుడిమల్కాపూర్ డివిజన్ లో పెండింగ్,లో ఉన్న పనులు పూర్తి చేయాలని జోనల్ కమీషనర్ ను కలవడం జరిగిందని తెలిపారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని త్వరలోనే పెండింగ్ పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్నానని వెల్లడించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. అభివృద్ధితోపాటు పార్టీ శ్రేణులను ఒక్కతాటి తెచ్చి పార్టీ బలోపేతానికి పాటు పడుతనని దేవర వంశీ పేర్కొన్నారు.

## భూక్యలక్ష్మిని పరామర్శించిన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి



**ఖమ్మం,జనవరి20(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం(రాళ్ల బంజర) గ్రామానికి చెందిన గిరిజన నిరుపేద కుటుంబానికి చెందిన భూక్యలక్ష్మి ఇటీవల కాలంలో అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆమెను మంగళవారం ఖమ్మం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని,సంబంధిత డాక్టర్ తో మహిళ వ్యాధి గురించి చర్చించి ఆ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు కొండాపూర్ గురుకులం విద్యార్థులు ఎంపిక..



**ధన్వాడ,జనవరి20(సూర్యరేఖ)** ధన్వాడ మండలం కొండాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సజిఫ్ పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 21,22,23వ తేదీలలో నిజామాబాద్ జిల్లాలో 69వ ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి అండర్17సాఫ్ట్ బాల్ పోటీలు జరగనున్నట్లు ప్రిన్సిపాల్ రాజారం తెలిపారు.పీఎం శ్రీకొండాపూర్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం పాఠశాల నుండి 9వ తరగతి చదువుతున్న ఉదయ్ కుమార్,ఓంకార్ సైదులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందన్నారు.ఈ ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ రాజారామ్,వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు,జూనియర్ వైస్ ప్రిన్సిపల్ సాంబియానాయక్,కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్,పి ఈటి ఆంజనేయులు,తదితర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ధన్వాడ మోడల్ స్కూల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోండి..

**ధన్వాడ,జనవరి20(సూర్యరేఖ)** పీఎం శ్రీమోడల్ స్కూల్ లో ప్రవేశం కోసం 2026-27 సంవత్సరం గాను 6 తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ధన్వాడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వైశాలి వ్యాస్ తెలిపారు.6తరగతిలో 100 సీట్ల ప్రవేశం గాను ఆన్ లైన్ లో మీ సేవ ద్వారా ఎస్సీ, ఎస్టి,బీసీలకు రూ.125,ఓసీలకు రూ.200ఫీజు చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.అదేవిధంగా పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ వైశాలి కోరారు.

## నగరం గ్రామంలో మొదటి గ్రామసభ..



**నిజాంపేట,జనవరి20(సూర్యరేఖ)**మండల పరిధిలో నగరం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ పాలక వర్గం ఏర్పాటు అయిన తర్వాత మొదటి గ్రామసభ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసమావేశంలో విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ కమిటీకి సంబంధించిన అంశాలపై చర్చించారు. అలాగే విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీని ఏర్పాటు చేసి గ్రామంలో ఆడపిల్ల జన్మించినట్లయితే 2016 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ ఒక చందనపు మొక్కను తన స్వంత నిధులతో అందిస్తామని గ్రామస్తులకు గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీలసురేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమం లో మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,ఉపసర్పంచ్ నాజం,పాలక వర్గం సభ్యులు, గ్రామస్థాయి అధికారులు,మాజీ సర్పంచ్ గేమ్సింగ్, మాజీ ఎంపీటీసీ రవి,ఉప్పలయ్య గుగ్లోత్ దేవేందర్, పాత్లోత్ బాబు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు

## గృహ విద్యుత్ మీటర్ల తనిఖీ చేసిన అధికారులు




**నిజాంపేట,జనవరి20(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం విద్యుత్ డిఈ గర్మత్ విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గృహ విద్యుత్ మీటర్ లను తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో గృహ విద్యుత్ మీటర్ల కలెక్షన్ల పనితీరుతో పాటు వినియోగిస్తున్న లోడు తదితర అంశాలను పరిశీలిస్తామని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును వినియోదారులకు అందించేలా చూస్తున్నామని విద్యుత్ చోరీకి పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.విద్యుత్ వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లు చెల్లించాలని అధికారులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ రామాయంపేటఏడిలు ఆదయ్య, శ్రీనివాస్,ఏఈలు గణేష్,స్వామి,తిరుపతి రెడ్డి,లైన్మెన్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి




**ఖమ్మం,జనవరి20(సూర్యరేఖ)** జనవరి23,24,25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర23వ మహాసభలను జయప్రదం చేయాలని (పి.డి.ఎస్.యు)జిల్లా సహాయకార్యదర్శి గాజుల శశికిరణ్ అన్నారు.కల్లూరు మండలంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలోని (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 5 దశాబ్దాలుగా తెలుగు నాట విద్యార్థి సమరశీలోద్యమానికి సంకేతంగా నిలిచింది. ఎందరికో చైతన్యపు బాటను విజ్ఞాన కాంతిని సమస్యలపై పోరాడే జీవితాన్ని అందించిన సంస్థ,హాస్టల్ సమస్యల నుంచి యూనివర్సిటీల సమస్యల దాకా,హైస్కూల్ అంశాల నుంచి వృత్తి విద్య కళాశాల దాకా ఎన్నో పోరాటాలు చేసి,ఎన్నో విజయాలు సాధించింది. అవినీతిని నిలదీసింది. ప్రభుత్వాలను నిగ్గదీసింది, ప్రశ్నించింది. విద్యరంగాన్ని శాస్త్రీయ,విజ్ఞాన వెలుగులు అందించాలని, విద్యార్థులు సమాజంతో అనుబంధనంగా జీవించాలనే లక్ష్యంతో పనిచేసింది.పిడిఎస్ యు సంస్థ తన 23వ రాష్ట్ర మహాసభలను ఖమ్మంలో 2026 జనవరి 23,24,25 తేదీలలో జరుపుకోబోతుంది.ఈ సభలో ఒక చరిత్రక నేపథ్యంలో జరుగుతున్నాయి. విద్యార్థి లోకం, ప్రజాస్వామిక వాదులు ఈ సభలను విజయవంతం చేసే కృషిలో పాల్గొనాలని కోరుతున్నాం.తరగతి గదే సమాజపు గవక్షం-రేపటి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే తీరని,వెలుగు పూజలను,మేదో వికాసాన్ని అందించే ఒక ప్రయోగశాల అలాంటి తరగతి గదిని నేటి పాలకులు విజ్ఞాన బండగారంలో మతోన్మాద విషయాన్ని కులోన్మాదా కుళ్లును,ఇరుకు మనస్తత్వాన్ని కారకుకాసాయి తనన్ని, వినియోగదారి సంస్కృతిని, నూరిపోయడానికి కొత్త కొత్త ప్రణాళికలు రచిస్తున్నారు.నూతన విద్యా విధానం పేరుతో చరిత్రనే వెనుకకు తిప్పే పాఠ్యాంశాలను చెప్పిస్తున్నారు. పెట్టుబడి పని ముట్టుగా తయారు చేయడానికి పూనుకుంటున్నారు. చరిత్రను వక్రీకరిస్తూ,విషాన్ని, ప్రజల మధ్య విభజనను ఒక పతాకం ప్రకారం నూరిపోసే యత్నం చేస్తున్నారు.అందుకే విద్యార్థి లోకాన్ని ఆ సమత,మమతల,విజ్ఞాన,వికాస, చైతన్య వెలుగుల వైపు నడిపించాలని కృషి చేస్తున్నది.అందులో భాగంగానే తన ఉద్యమాలను, కర్తవ్యాలను నెమరువేసుకుని, మరిన్ని సమాజా విద్యారంగా భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశించుకునేందుకు ఈ మహాసభలను జరుపుకుంటున్నది.విద్యార్థి లోకం,విద్యారంగా మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు రాజీవ్ గాంధీ,ఝాన్సీ అంకిత శిరీష,తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం..

చిల్కానగర్ అభివృద్ధికి మరో రూ.4.67 కోట్లు మంజూరు కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్



**ఉప్పల్,జనవరి 20 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తన కార్పొరేటర్ కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.డివిజన్లో ఇప్పటికే రూ.5.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని కాంట్రాక్టర్ల ద్వారా త్వరతగతిన పనులను పూర్తిచేసే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని,శంకుస్థాపన చేసిన పనులను వెంటనే మొదలుపెట్టించే విధంగా చర్యలు చేపట్టమని,మరో రూ.4.67 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని వాటిని కూడా వీలైనంత త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ఇంకా అవసరమైన ప్రాంతాల్లో ఎస్ డబ్ల్యూడి డ్రైన్స్ కు,సిసి రోడ్లకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా కోరడం జరిగింది. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి.ఈ.వెన్నెల్ గౌడ్,ఏ.ఈ. రాజ్ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ పాల్గొన్నారు.

# ఐఎమ్ఎల్ డిపోలో అక్రమాలు

తెలిసి తెలియనట్టు వ్యవహరిస్తున్న డిపో డిఎం..







**కొల్చారం,జనవరి20 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న గణపూర్ గ్రామ శివారులో ఉన్న ఐఎంఎల్ డిపో ముందు నిరుద్యోగ యువకులు అమాలి పని కోసం ధర్నా చేసిన రోజులు ఎన్నో ఉన్నాయి.అమలి పని కోసం నిరుద్యో యువకులు కార్యాలయాల చుట్టూ తిరిగారు.కానీ ఇప్పుడు అమాలీలతో డిఎం కుమ్మక్కై వారసత్వం ఎలా నడిపిస్తున్నారని చిన్నగనాపూర్ యువనాయకులు ఆరోపిస్తున్నారు.గతంలో ధర్నా చేసినప్పుడు డిఎం మాట్లాడుతూ...ఇప్పుడు అమలీ పోస్టులు ఖాళీ లేవు, ఎప్పుడైనా అవకాశం వస్తే చూస్తామని చెప్పి ప్రస్తుతం ఉన్న వారు పని చేసుకోవాలని అప్పట్లో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇప్పుడు మాత్రం ఎందుకు మౌనంగా ఉంటున్నారు అనేది అర్థం కాలేక పోతుంది. వారసత్వం అసలే లేదని,చెప్పిన డిఎం ఇప్పుడు వారసత్వం ఎలా నడిపిస్తున్నారు.అసలు అమాలి పని గురించి డిఎం తెలుసా,ఐఎంఎల్ డిపోలో హమాలీల పెత్తనమా అనేది ఆసక్తికరంగా మారుతుంది.ఇప్పటికైనా ఐఎంఎల్ డిపో మేనేజర్ వెంటనే స్పందించి వారసత్వం తీసేయాలని చిన్న ఘనపూర్ యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో డిపో ముందు ధర్నా చేస్తామని యువ నాయకులు ఆరోపిస్తున్నారు.నూతనంగా గెలిచిన స్థానిక సర్పంచ్ డిపో మేనేజర్ తో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని చిన్న ఘనపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వాహనదారుల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా అవగాహన..

చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణంతకంగా మారే ప్రమాదం..
రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం..




**చెన్నూర్,జనవరి 20(సూర్యరేఖ)** రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు"అర్రైవ్ అలీవ్ కాంపెయిన్2026"అనే నినాదంతో ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, ప్రజాప్రతినిధులు,పాత్రికేయులు,యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,సీటుబెల్ట్ ధరించాలని,మద్యం సేవించి వాహనం నడపకూడదని,వేగ నియంత్రణ పాటించాలని పోలీసులు సూచించారు.ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని వివరించారు.పోలీసు అధికారులు మాట్లాడుతూ...రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా చిలుకానగర్ మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర-2026 క్యాలెండర్ ఆవిష్కరణ






కార్యక్రమానికి హాజరైన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర,జిల్లాప్రతినిధులు




**ఉప్పల్,జనవరి20(సూర్యరేఖ)** చిలుకానగర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పలుగుల యాదగిరి,మేడ్చల్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు పుప్పాల వెంకటేశ్వర్లు, చిలుకానగర్ సంఘం సలహాదారులు జల్లి మోహన్, ల ఆధ్వర్యంలో చిలుకనగర్ మున్నూరు కాపు సంఘం ఆంగ్ల నూతన సంవత్సర- 2026 క్యాలెండర్ ను ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కళ్యాణ్ పురి కమ్యూనిటీ హాల్లో సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి చిలుకానగర్ మున్నూరు కాపు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చిల్కానగర్ మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తంరావు పటేల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుజ్జ రమేష్ పటేల్,రాష్ట్ర మహిళా అధ్యక్షులు బండి పద్మ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, రామంతపూర్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్రావు పటేల్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రాల తిరుపతి పటేల్,రాష్ట్ర కార్యదర్శి కర్ల వెంకటేశ్వర్లు పటేల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోత్తంశెట్టి పటేల్, రాష్ట్ర కార్యదర్శి గోనే శ్రీనివాస్ పటేల్, కార్యదర్శి ఆకుల మల్లేష్ పటేల్,నాచారం డివిజన్ ప్రెసిడెంట్ యాదగిరి పటేల్, పాదం వెంకటేష్ పటేల్, రామంతపూర్ అధ్యక్షులు జగదీష్ పటేల్ మల్లాపూర్ మహిళా అధ్యక్షురాలు కోకల నిర్మల చిలుకానగర్ ఉపాధ్యక్షులు నాగు నరసింహ పటేల్,దుబ్బాని నవీన్ పటేల్, ప్రధాన కార్యదర్శి పార్వతం రాజు పటేల్,కోశాధికారి పలుగుల నరేష్ కుమార్ పటేల్ వారి కార్యవర్గం సభ్యులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి తృతీయ వార్షికోత్సవం పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జనవరి20(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ బ్రహ్మంగారిగుట్టపై స్వామివారి కల్యాణ మహోత్సవంలో ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.మంగళవారం జరిగిన కళ్యాణ మహోత్సవానికి పరమేశ్వర్ రెడ్డి భక్తులతో కలిసి తిలకించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...వీరబ్రహ్మేంద్రస్వామి రచించిన కాలజ్ఞానం ప్రజలకు మంచి చెడు,ధర్మాధర్మాల మధ్య తేడా తెలియజేసే గ్రంథంగా ప్రసిద్ధి చెందింది.ఆయన కేవలం భవిష్యత్తు చెప్పినవాడు కాదు,ప్రజలను మంచి మార్గంలో నడిపించిన మార్గదర్శకంగా నిలిచాడని,ఆయన బోధనలు నేటికీ మన జీవితాలకు మార్గదర్శకంగా ఉన్నాయి.నిజాయితీగా జీవించడం,ఇతరులకు సహాయం చేయడం,భక్తి మరియు క్రమశిక్షణతో ఉండడం-ఇవే స్వామి వారు చూపిన ముఖ్యమైన మార్గాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి బాలరాజ్,ఆగం రెడ్డి ,అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ నారోజు రాధాకృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, ఉపాధ్యక్షులు గండికోట గణేష్,బీసీ సెల్ అధ్యక్షులు దండుగుల శంకర్, సౌదారపు శివ,జగదీష్ ముదిరాజ్,దేవిడ్,కిరణ్,ఫహీం,మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయండి

పి.డి.ఎస్.యు ధన్వాడ మండల ప్రధాన కార్యదర్శి పరశురాం



**ధన్వాడ,జనవరి20 (సూర్యరేఖ)** జనవరి 23,24,25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని ధన్వాడ మండల ప్రధాన కార్యదర్శి పరశురాం అన్నారు.నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కేంద్రంలో డిగ్రీ కళాశాలలో (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభల వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...1972లో ఉస్మానియా యూనివర్సిటీలో కామ్రేడ్ జార్జి రెడ్డి ప్రేరణతో ఆవిర్భావించిన పి.డి.ఎస్.యు.నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, విద్యార్థుల హక్కుల కోసం,శాస్త్రీయ విద్య సమానత్వ సమాజ స్థాపన కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు.ఈ క్రమంలో ఎందరో విద్యార్థులు లాఠీలు తూటాలు అక్రమ నిర్బంధాలు, జైలు జీవితాలు, రాజ్యహింసను ఎదుర్కోన్నారని, కామ్రేడ్ జార్జి రెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి కోలా శంకర్,దుస్సా చేరాలు,బొమ్మ సాంబయ్య రంగవల్లి,మారోజు వీరన్న,మధుసూదన్ రాజ్ వరహాలు రమణయ్య లాంటి విప్లవ విద్యార్థి వీరులు తమ రక్తం ధారపోసి అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను చర్చించి,గత కార్యక్రమాలను సమీక్షించుకొని,భవిష్యత్ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడంలో భాగంగా రాష్ట్ర 23వ మహాసభలు జరుపుతున్నామన్నారు. ఖమ్మంలో జరిగే పి.డి.ఎస్.యు.23వ రాష్ట్ర మహాసభలకు విద్యార్థి లోకం అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ మండల నాయకులు ప్రవీణ్,రమేష్,కళాశాల విద్యార్థులు భీమేష్ అరవింద,సంతోష్,తదితరులు పాల్గొన్నారు

# భగాయత్ లో అభివృద్ధి పనులకై కదిలిన యంత్రాంగం.!

**లేఅవుట్ లో కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డితో కలిసి అధికారుల పర్యటన..**

**హెచ్ఎండీఏ కమిషనర్ ను పరమేశ్వర్ రెడ్డి కలువడంతోనే కదిలిన యంత్రాంగం..**

**రూ.10 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్,రూ.3 కోట్లతో కమ్యూనిటీ హాల్,మరియు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు..**





**ఉప్పల్,జనవరి20(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయతులో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఇదే కాకుండా ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అభివృద్ధి పనులకు మోక్షం లభించనుంది. హెచ్ఎండిఏ లేఅవుట్ లో వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ,హెచ్ఎండిఏ అధికారులు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి పర్యటించారు.లేఅవుట్ లోని వీధులలో విస్తృతంగా తిరిగారు. దీనికంతటికి ప్రధాన కారణం సోమవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫ్ రాజ్ అహ్మద్ కలిసి లేఅవుట్ లోని సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు రహదారుల మరమ్మతులు,తదితర అంశాలను



గురించి వివరించడమే.దీంతో హెచ్ఎండీఏ వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో భగాయత్ లో ఉప్పల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి,తో కలిసి కాలనీలలో విస్తృతంగా తిరుగుతూ కాలనీ వాసుల సమక్షంలోనే పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి సకాలంలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టుగా అధికారులు తెలిపారు.ఈలోపు రహదారుల మరమ్మతు పనులను చేయించనున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ డి.ఈ.సత్యప్రసాద్,ఏ.ఈ.వెంకటేష్, జిహెచ్ఎంసి డి.ఈ.వెన్నెల్ గౌడ్,ఏ.ఈ.రాజ్ కుమార్,ఎలక్ట్రిక్కల్ డి.ఈ.అనిత,సానిటేషన్ ఏ.ఈ. పుష్పలత,ఉప్పల్ బాగాయత్ కాలనీ సభ్యులు శ్రీనివాస్ రావు,సుధాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి రాంచందర్ రెడ్డి,వంశీదర్ రెడ్డి సూర్యగోపాల్,శ్రీపతి రావు,ఈగ సంతోష్ ముదిరాజ్,నిధనకవి సుధాకర్,పూజల ప్రభాకర్ సోమ్ జంగయ్య,సల్లా ప్రభాకర్ రెడ్డి,విప్లవ్ రెడ్డి,బండారి శ్రీనివాస్ గౌడ్,సచిత్,రవీందర్ రావు,చారి,విజయ్,చంద్రశేఖర్ రెడ్డి,సంగమేశ్వర్ రెడ్డి,రంగనాథ్,అంజి రెడ్డి,అర్షద్,మహేష్, మూర్తి, వినయ్,దుర్గ ప్రసాద్,నవీన్,దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కల్వకుంటలో సీఎం కప్ క్రీడ పోటీలు

**నిజాంపేట,జనవరి20(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ అందే కొండల్ రెడ్డి, అధ్యక్షతన సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఎంపీడీవో రాజిరెడ్డి హాజరై క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీఎం కప్ 2025 సంబంధించి క్లస్టర్ లెవెల్ క్రీడ పోటీలను కల్వకుంట నార్లపూర్ వెంకటాపూర్ (కె), తిప్పనగుల్ల,షౌకత్ పల్లి,రజాక్ పల్లి,ఖాసీంపూర్, గ్రామాలకు సంబంధించి కబడ్డీ,కోకో,వాలీబాల్, పోటీలను ప్రారంభించామన్నారు.ఈ పోటీల్లో



గెలుపొందిన విజేతలు మండల స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీఓ వెంకటనరసింహా రెడ్డి ప్రధానోపాధ్యాయులు మాధురిదేవి



కార్యదర్శులు కవిత,ప్రేమ, శ్యామల ప్రవంతి ప్రశాంత్ గౌడ్,పీటీలు ప్రవీణ్, లింగం శ్రీనివాస్ వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల,జనవరి20(సూర్యరేఖ)** జిల్లాలోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురుకుల విద్య సంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి,అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనారిటీ గురుకుల విద్యా సంస్థలలో 5వ తరగతి నుండి ఇంటర్ ప్రథమ సంవత్సరం వరకు ప్రవేశాల కొరకు మైనారిటీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ఇందు కొరకు ఆన్ లైన్ లో వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు పొందవచ్చని,వివరాల కొరకు కంట్రోల్ రూమ్ నం.7331170 790లో సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లాలోని మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ఎండి. తాహేరుద్దీన్,అకాడమీ సమన్వయకర్త రిజ్వాన్, మంచిర్యాల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ మందపెల్లి సంధ్య, చెన్నూర్ పాఠశాల ప్రిన్సిపల్ గోపి,కళాశాల ప్రిన్సిపల్ సమ్మయ్య,బెల్లంపల్లి ప్రిన్సిపల్ నీలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఉపాధిపై కేంద్రం కుట్ర..

మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని తొలగించొద్దు..

ఉపాధి హామీ పథకం రద్దుకు వ్యతిరేకంగా మంత్రి వివేక్ నిరసన..



**చెన్నూర్,జనవరి20(సూర్యరేఖ)** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తొలగించాలనే ప్రయత్నాలు చేస్తోందని మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తీవ్రంగా విమర్శించారు.ఈ పథకం పేరును మార్చి "వీబీ రామ్ జీ"అనే పేరుతో అమలు చేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తోందని ఆయన మండిపడ్డారు.భీమారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేద ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేయడం అన్యాయమన్నారు.కేంద్ర ప్రభుత్వం కావాలంటే కొత్త పథకాలను ప్రవేశపెట్టవచ్చని,కానీ దేశంలోని కోట్లాది పేదలకు జీవనాధారంగా మారిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయరాదని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం కావాలనే ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని ఆరోపించారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంకితభావంతో కృషిచేసి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి..

రీసెర్చ్&డెవలప్మెంట్ (కార్పొరేట్)అధికారి సిహెచ్ వెంకటరమణ



**మందమర్రి,జనవరి20(సూర్యరేఖ)** సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, అధికారులు అంకితభావంతో పనిచేసి సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని రీసెర్చ్&డెవలప్మెంట్ (కార్పొరేట్) అధికారి సిహెచ్ వెంకటరమణ సూచించారు.ఏరియాలోని కెకె ఓసిపిని ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణతో కలసి మంగళవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులకు తగు సూచనలు, సలహాలు అందించారు.అనంతరం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని సందర్శించగా జిఎం కార్యాలయ అధికారులతో కలిసి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివెల్ ప్రసాద్,డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్, ఐఈడి డీజీఎం కిరణ్ కుమార్,అకౌంట్స్ (డిజిఎం) ఆర్వీఎస్ఆర్కె ప్రసాద్, ఏరియా సర్వే అధికారి డీజీఎం దేశాయి,డివైఎస్ఈ అండ్ ఎం.పర్చేస్ బాబు ఎన్విరాన్మెంట్ అధికారి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడలో ఘనంగా ద్వాదశి జ్యోతిర్లింగాల మహా పడిపూజ







**శివయ్య..శివయ్య..శివయ్య..ఏమి నీ మాయ భజన పాటతో ఉర్రుతలు ఊహించిన భజన పాట**
**పునకంతో ఊగిపోయిన మహిళలు..**

**ధన్వాడ జనవరి 20 (సూర్య రేఖ)** శివయ్య... శివయ్య..శివయ్య ఏమి నీ మాయ.. శివుడే దేవుడు కాదంటారా..శివమణి చేయొద్దంటారా. అనే భజన పాటతో జానపద బృందం పాడిన పాటకు భక్తులు పరవశంతో ఊగిపోయారు. మండల కేంద్రమైన ధన్వాడ శ్రీగంగ భవాని ఆలయప్రాంగణంలో మంగళవారం ద్వాదశి జ్యోతిర్లింగాల మహాపడి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జానపద బృందం భజన పాటలతో భక్తులను పరవశింపజేశారు.ప్రతి పాటకు వేషధారణతో నిర్వహించిన సన్నివేశం పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది.చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో శివస్వాములు మహాపడిపూజకు హాజరయ్యారు.ఈ పడిపూజ కార్యక్రమంలో శివనామ స్మరణతో మారు మోగింది.మహిళలు పూనకంతో ఊగిపోయారు జానపద బృందం పాడిన పాటలకు భక్తులు శివాయ ఓం నమశివాయ అంటూ నామస్మరణం చేస్తూ చప్పట్లు కొట్టారు.మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది.మహిళలు శివస్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి మెట్ల పూజతో పాటు అభిషేకం నిర్వహించారు. మహా పడిపూజ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

# రాష్ట్రమంతటా ఆలిండియా టైగర్ ఎస్టిమేషన్2026 ప్రారంభం







**బెల్లంపల్లి,జనవరి20(సూర్యరేఖ)** రాష్ట్రమంతటా ఆలిండియా టైగర్ ఎస్టిమేషన్2026 కార్యక్రమం ప్రారంభమైందని బెల్లంపల్లి అటవీ విభాగం ఎఫ్ఆర్వో సిహెచ్ పూర్ణచందర్ తెలిపారు.ఈ సర్వే మొత్తం ఆరు రోజుల పాటు జనవరి 20 నుంచి 25వ తేదీ వరకు కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.మొదటి మూడు రోజులు ప్రతి బీట్ పరిధిలో ముందుగా నిర్ణయించిన ట్రాన్సెక్ట్ లైన్లలో ఉదయం రెండు గంటలు సాయంత్రం రెండు గంటల పాటు శాఖాహార జంతువుల గణన చేపడతామని చెప్పారు. అనంతరం చివరి మూడు రోజులు మాంసాహార జంతువులతో పాటు భారీ శాఖాహార జంతువులైన అడవి దున్నలు,ఏనుగుల గణనను 5 కిలోమీటర్ల ట్రయల్ వాక్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సెన్సెస్ ముఖ్య ఉద్దేశ్యం మాంసాహార జంతువుల సంఖ్య,వాటికి అనుగుణంగా ఉన్న శాఖాహార జంతువుల లభ్యత,అలాగే అడవుల ప్రస్తుత స్థితిగతులను అంచనా వేయడమేనని సిహెచ్ పూర్ణచందర్ వివరించారు.ఈ కార్యక్రమం కోసం ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు చెందిన సిబ్బందితో పాటు బయట నుంచి వచ్చిన స్వచ్ఛంద వాలంటీర్ల సహకారాన్ని కూడా తీసుకుంటున్నట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన మొత్తం వివరాలు ఎకలాజికల్ యాప్ అనే మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయనున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న అతిపెద్ద వన్యప్రాణి సర్వేల్లో ఇది ఒకటిగా గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అటవీ సిబ్బంది,వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలని ఎఫ్ఆర్వో సిహెచ్ పూర్ణచందర్ పిలుపునిచ్చారు.

# కొల్చారం మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**ఇంటర్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి..**
**భూభారతి దరఖాస్తులను శాశ్వతంగా పరిష్కరించాలి..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం,జనవరి20(సూర్యరేఖ)** మంగళవారం కొల్చారం మండలంలో విస్తృతంగా జిల్లా కలెక్టర్ పర్యటించారు.కొల్చారం మండలం తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ శ్రీనివాస్ చారికి పలు సూచనలు తెలియజేశారు.అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.బూతు లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.తాహసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తులతో పాటు పలు రికార్డులను తనిఖీ చేశారు.భూరికార్డులు భద్రత పరచడం కోసం తహసిల్దార్ కు పలు సూచనలు సలహాలు అందించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ. సేలబస్ ను అడిగి





తెలుసుకున్నారు.డ్రాప్ అవుట్ లు ఉండొద్దని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...ఇంటర్ విద్యలో అత్యధిక ఫలితాలు సాధించాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని,సరైన సమయంలో సిలబస్ పూర్తి చేసి పరీక్షలకు సిద్ధం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్చారం తాహసిల్దార్ శ్రీనివాస్ చారి,డిప్యూటీ తాహసిల్దార్ నాగవర్ధన్ సిబ్బంది, శేఖర్,సత్తయ్య,రెవెన్యూ,సిబ్బంది, అధికారులు కాలేజీ ఉపన్యాసకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

**మంత్రి సీతక్క**
**గ్రామాలకు సేవ చేసి రాష్ట్ర,జాతీయ స్థాయిలో గ్రామాలను ఎంపిక చేయాలి..**
**కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి,జనవరి20(సూర్యరేఖ)** గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రతి సర్పంచ్ పని చేయాలని పంచాయతీ రాజ్ శాఖ రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ...గ్రామ పంచాయతీలు ప్రజాస్వామ్యానికి పునాది లాంటివని,ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని తెలిపారు. త్రాగునీరు, పారిశుధ్యం,రహదారులు విద్య ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం గ్రామాభివృద్ధి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని మంత్రి సీతక్క అన్నారు.ప్రజలతో నిరంతరం సమన్వయంతో పారదర్శకంగా పాలన సాగించాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి దిశగా సమర్థవంతంగా సేవలందించి, జిల్లాలోని గ్రామాలను రాష్ట్ర,జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.గ్రామాభివృద్ధి



సంబంధిత కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...గ్రామ పంచాయతీలు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

## అంగరంగ వైభవంగా ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణ..



**కామారెడ్డి,జనవరి20 (సూర్యరేఖ)**కామారెడ్డి పట్టణ నడిబొడ్డున రైల్వే స్టేషన్ సమీపంలోని ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన దివంగత ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.... పేదల పెన్నిధి ఇందిరమ్మ అని అన్నారు.తన ప్రసంగంలో ఇందిరాగాంధీతో కామారెడ్డికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కామారెడ్డి అంటేనే కాంగ్రెస్ కోట అని,ఇక్కడ ఇందిరాగాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం గర్వకారణమని పేర్కొన్నారు.గరీబీ హటావో దేశ్ కోబచావో నినాదంతో ఆమె దేశంలోని నిరుపేదల బతుకుల్లో వెలుగులు నింపారనీ అన్నారు. బ్యాంకుల జాతీయీకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ధీశాలి ఆమె అని కొనియాడారు.కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని,రాబోయే రోజుల్లో ఇందిరమ్మ రాజ్యంలోని సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేరుస్తామని హామీ ఇచ్చారు.ఇంచార్జ్ మంత్రి సీతక్క మాట్లాడుతూ... మహిళా సాధికారతకు ఆద్యురాలు ఇందిరాగాంధీ అని,ఆడబిడ్డల ఆత్మగౌరవం దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ మహిళల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు.ఇందిరమ్మ రాజ్య స్థాపన నేడు తెలంగాణలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం 'ఇందిరమ్మ రాజ్యం'దిశగా అడుగులు వేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా పేదలకు నీడ కల్పిస్తున్నామని తెలిపారు.ధైర్యానికి మారుపేరు ఉక్కు మహిళగా ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ దేశానికి దిక్సూచి అని,ఆమె చూపిన బాటలోనే తాము నడుస్తున్నామని తెలిపారు.

## శ్రీహరికోటకు కామారెడ్డి విద్యార్థినిలు..

**కలెక్టర్ ఆశిష్.**

**కామారెడ్డి,జనవరి20(సూర్యరేఖ)** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రోత్సాహంతో జిల్లాలోని పదవ తరగతి చదువుతున్న 50 మంది బాలికలను అక్టోబర్ నెలలో పరీక్ష నిర్వహించి ఎంపిక చేశారు.నెల్లూరు జిల్ల శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ రీసెర్చ్ సెంటర్ పర్యటన కొరకు ఈనెల 28 తేదీన పంపించబడుతుంది.వీరితోపాటు 30మంది ఉపాధ్యాయులను విద్యార్థులతో పాటు పర్యటనకు పంపడం జరుగుతుంది.ఇట్టి పర్యటనకు అవకాశం కల్పించిన డైరెక్టర్ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ కి జిల్లా విద్యాశాఖ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులకు కావలసిన రవాణా భోజన వసతులు ఉచితంగా కల్పించబడుతున్నాయి.ఈ నెల 29వ తేదీన ఇస్రో సంస్థలోని లాంచింగ్ పాడు ఇతర విభాగాలను సందర్శించి తిరిగి 30వ తేదీన కామారెడ్డికి చేరుకోవడం జరుగుతుంది.ఈ పర్యటనకు శ్రియం సిద్ధిరాంరెడ్డి జిల్లా సైన్స్ అధికారి బాధ్యత వహిస్తారు.దీనికి సహకరించిన గౌరవ కలెక్టర్ కి కృతజ్ఞత తెలిపారు.

## పొతంశెట్టిపల్లిలో ఉచిత వైద్య శిబిరం..



**కొల్చారం,జనవరి20(సూర్యరేఖ)** కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో మంగళవారం చారి హాస్పిటల్ మెదక్ సౌజన్యంతో ఉచిత బీపీ,షుగర్,థైరాయిడ్ మరియు కంటి పరీక్షలు చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా చారి మాట్లాడుతూ...గ్రామ ప్రజా తరుపున ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చారి హాస్పిటల్ డాక్టర్స్,సిబ్బంది మరియు పోతంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్,ఉప సర్పంచ్ గుండు నాని, గ్రామ సెక్రెటరీ శ్రీదేవి,వార్డు మెంబర్స్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు



**కామారెడ్డి,జనవరి20 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సర్పంచుల ఫోరం కామారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు నెట్టు వెంకట్రావు మంగళవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీసమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.అర్హులైన వారికి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ద్వారా అందుతాయని,అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెలిపారు.

# మంచిర్యాల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**మందమర్రి,జనవరి20(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం 2026వార్షిక క్యాలెండర్ ను కొంగల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మంగళవారం మందమర్రి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్ ను రెడ్డి సంఘం సభ్యులందరు కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘజిల్లా నాయకులు మాట్లాడుతూ...రెడ్డి సంక్షేమ సంఘం వార్షిక క్యాలెండర్ ను మందమరి పట్టణంలో విడుదల చేయడం పెద్ద సంఖ్యలో హాజరైన రెడ్డి కుల బాంధవులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.రెడ్డి సంక్షేమ సంఘాన్ని మరింత బలోపేతంగా చేసేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నారు.రెడ్డి కులస్తులకు ప్రభుత్వ నుండి రావాల్సిన పథకాల అమలులో తీవ్ర అన్యాయం జరుగుతుందని,దీనిని ఎదుర్కొనేందుకు సమిష్టిగా ముందుకు రావాలని వారు కోరారు.పార్టీలకు అతీతంగా రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసేందుకు జిల్లాలోని రెడ్డి సోదరులందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. రెడ్డి కులస్తుల



సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందించేలా కృషి చేస్తున్నామన్నారు.ప్రస్తుతం ఓసీలకు అమలవుతున్న ఈడబ్ల్యూఎస్ పై రెడ్డి బాంధవులు అందరూ ఐక్యంగా ఉండి విమర్శలను వెనక్కి తీసుకునేలా చేయాలని కోరారు.రెడ్డి సంక్షేమ సంఘం సామాజిక సేవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ రెడ్డి జాతి అభ్యున్నతికి పాటు పడాలని అన్నారు. రెడ్డి కుల బాంధవులందరూ ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయడమే కాకుండా సంఘంలోని నిరుపేద సభ్యులకు చేయూత నివ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ నరహరి శ్రీధర్ రెడ్డి,ఇంచార్జ్ కొంగల తిరుపతిరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మద్దుల మనోహర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రాజబాబురెడ్డి,వెంకట్ రెడ్డి, సలహాదారుడు పోతరెడ్డి సదాశివరెడ్డి మందమర్రి జనరల్ సెక్రెటరీ రాగిడి రాంరెడ్డి మండల ఇంచార్జి సమ్మిరెడ్డి అరుణోదయ, మందమర్రి యూత్ ప్రెసిడెంట్ మంద వేణుగోపాల్ రెడ్డి,కే.వెంకట్ రెడ్డి, పెండ్రి తిరుపతిరెడ్డి,గుర్రాల వెంకటరెడ్డి,గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,గుడి మహిపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఎస్ యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై భారీగా చేరికలు

**అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

**శ్రీరాంపూర్,జనవరి20(సూర్యరేఖ)** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై బారి చేరికలు అవుతున్నాయని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. మంగళవారం ప్రగతి స్టేడియం శ్రీరాంపూర్ సింగరేణి సర్వీసెస్ అండ్ ప్రొటెక్షన్ కార్ప్స్,(ఎస్అండ్ పిసి ) నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ...సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న సెక్యూరిటీ విభాగం కార్మికులు సంస్థ ఆస్తులను కంటికి రెప్పలాగా, ఎండనక వాననక భీకరమైన చలిలో కూడా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ విభాగం కార్మికులు సైన్యంతో సమానమని, సుదీర్ఘమైన చరిత్ర కలిగిన సంస్థలో పనిచేస్తున్న సెక్యూరిటీ విభాగం గౌరవప్రదమైన డెసిగ్నేషన్ మార్పు కొరకు కృషి చేస్తామని తెలిపార.కార్మికుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగిన



నాయకత్వం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అని,బొగ్గు గనుల సాధన కోసం కృషి చేస్తామని,సింగరేణి గోదావరి పరివాహక ప్రాంతం గోలేటి నుండి సత్తుపల్లి వరకు ఆరు జిల్లాలలో అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని,అన్వేషణ సర్వే డిపార్ట్ మెంట్ నివేదికలు చెబుతున్నాయని తెలిపారు.సింగరేణి పరిశ్రమ నిర్వీర్యం చేసే కుట్రను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కోసం కార్మికులు చైతన్యం కావాలని,హక్కుల పరిరక్షణ,దేశ ప్రగతి సాధించడమే బిఎంఎస్ లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు.దేశంలో బలమైన అత్యధిక సభ్యత్వం కలిగిన జాతీయ భావాలు కలిగిన మొదటి ప్రాధాన్యత సంఘముగా కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత,విద్య వైద్యం కోసం నూతన బొగ్గు గనుల సాధన ద్వారా సింగరేణి సంస్థ పురోగతికి కార్మికులను చైతన్య పరుస్తూ పనిచేస్తుందని తెలిపారు.శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సర్వీసెస్ అండ్ ప్రొటెక్షన్ కార్పొరేషన్ సెక్యూరిటీ విభాగం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై యూనియన్ లోకి పబ్బతి మల్లేష్, అప్పాల రవీందర్,అష్టకాల శ్రీధర్. ఆకుతోట బాలకృష్ణ,బొప్ప లక్ష్మణ్,బొద్దుల పని కుమార్ మేరుగు శ్రీనివాస్,ఎండి అబ్దుల్లా,ఐలి శ్రీనివాస్ పర్తిరెడ్డి నరేందర్,ధరావత్ మోహన్, సుంకరి మొండయ్య, తీర్థాల సదానందం,దాసరి శంకరయ్య కొత్తకొండ దేవేందర్ చేరారు.కొమ్మ బాపు పిట్ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న బోయిన మల్లేష్ జాయింట్ సెక్రెటరీ, కట్టుకూరి సతీష్ జాయింట్ సెక్రెటరీ రాజారాం కిరణ్ జాయింట్ సెక్రెటరీ,జల్ల తిరుపతి ఆర్గనైజింగ్ సెక్రటరీ, బుర్ర అరుణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిలిచి పోయిన సీసీ రోడ్డు పనులు పరిశీలించిన డిప్యూటీ కమీషనర్





**కిష్టాపూర్ లో సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసుల వినతి..**

**మేడ్చల్,జనవరి20(సూర్యరేఖ)**మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్– కిష్టాపూర్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ,అర్చన కాలనీలో అసంపూర్తిగా నిలిచిపోయిన సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధాన్ష్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు డిప్యూటీ కమిషనర్ తో తమ కాలనీలో అసంపూర్తిగా వదిలివేసిన డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్ ను కోరారు.రోడ్డును తవ్వి అలాగే వదిలివేయడంతో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని,వాహనాలు నడవలేని స్థితిలో గుంతలు గుంతలుగా రోడ్డు తయారైందని,అధికారుల తీరుపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా కాలనీలో స్ట్రీట్ లైట్స్ సైతం రావడంలేదని తెలిపారు. కాలనీ ప్రజలతో డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ. వీలైనంత తొందరగా



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డెంగారి నవీన్ రెడ్డి,కాంగ్రెస్ సినియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,తొంట యాదయ్య,నాయకులు సత్యనారాయణరెడ్డి, యాదగిరి,పరుశురాం రాములు శ్రీనివాస్,భాస్కర్, అర్చనాకాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి ఉపాధ్యక్షులు బుచ్చి రాములు కాలనీవాసులు కమలాకర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,గంగయ్య, హనుమంతరెడ్డి,రంజిత్ రెడ్డి,మేడ్చల్ సర్కిల్ అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పైతర గ్రామస్తుల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు గ్రామ అభివృద్ధి నా బాధ్యత..

**పైతర సర్పంచ్ రవితేజరెడ్డి**



**కొల్చారం,జనవరి20(సూర్యరేఖ)** పైతర గ్రామ ప్రజల సంపూర్ణ ఆరోగ్యతో పాటు, గ్రామ అభివృద్ధి నా బాధ్యత అని కొల్చారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు,పైతర సర్పంచ్ యబన్నగారి రవితేజరెడ్డి అన్నారు. మంగళవారం కొల్చారం మండలం పైతర గ్రామంలో సురారం మల్లారెడ్డి ఆసుపత్రి వారి సౌజన్యంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.వైద్య శిబిరాన్ని సర్పంచ్ రవితేజరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకు బీపీ,షుగర్, థైరాడ్ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రవితేజరెడ్డి మాట్లాడుతూ...వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు ఆసుపత్రి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో ప్రతి రెండు నెలలకు ఒక సారి వైద్య శిబిరం ఏర్పాటు చేసి పైతర గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు మైముద్,ఉప సర్పంచ్ సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ మురళిగౌడ్,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మండలంలో స్వయం సహాయక సంఘాలకు చీరల పంపిణీ..



**సదాశివనగర్,జనవరి20(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి మండలంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్డీవో పార్థ సింహారెడ్డి చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఆర్డీఓ మాట్లాడుతూ...ఇందిర మహిళశక్తి సంబురాలలో భాగంగా,ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిదిలోని 12 వార్డులలో మహిళలకు ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమం మెప్మా ఆద్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,మహిళలు ఆర్థికంగా సామాజికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్వావలంబన సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్లారెడ్డి ,మెప్మా సిబ్బంది, రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఓపీపీఏ ఆధ్వర్యంలో మణికొండలో ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

**మణికొండ,జనవరి20(సూర్యరేఖ)** వాసవిమాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ అన్నారు. మంగళవారం మణికొండలో ఏవీఓపీపీఏ మణికొండ శాఖ ఆధ్వర్యంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవంను నిర్వహించారు. అందులో భాగంగా పూజా కార్యక్రమాలను మణికొండ లోని బీరప్ప దేవాలయంలో



నిర్వహించారు.పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చన, అభిషేకం నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలను మణికొండ శాఖ అధ్యక్షులు దారం వేణుమాధవ్,కార్యదర్శి భానుచందర్,కోశాధికారి యుగంధర్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ద శంకర్ మాట్లాడుతూ...వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ఆవశ్యకతను వివరించారు.ఇక్కడికి విచ్చేసిన భక్తులందరూ అమ్మవారికి వచ్చే సంవత్సరం వాసవి మాత గుడి నిర్మించుకొని అందులోనే పూజలు చేయాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ పైనుంచి కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



**నిజాంపేట,జనవరి20 (సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన మల్లేశం చల్మెడ నుంచి నిజాంపేటకు వెళ్తుండగా ఎల్లమ్మ ఆలయం వద్ద బైక్ అదుపుతప్పి కింద పడ్డాడు.దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు గమనించి108 అంబులెన్స్ సమాచారం అందించారు.గాయాలైన మల్లేశంను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు అంబులెన్స్ టెక్నీషియన్ స్వామి తెలిపారు.

# సీఎంఆర్ఐటీలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు





**మేడ్చల్,జనవరి20(సూర్యరేఖ)** గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని కండ్లకోయలోని సీఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ సహకారంతో భారత్ భారతి అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ సాంస్కృతిక మహోత్సవం 2026 "భారత్ కళా సంగమం 2026"కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎంఆర్ఐటీ డైరెక్టర్ డా.ఎం.జంగారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత్,భారతి వంటి కార్యక్రమాలు విద్యార్థులకు తరగతి గదులకే పరిమితం కాకుండా,అనుభవాల ద్వారా, సాంస్కృతిక పరస్పర చర్యల ద్వారా,సంభాషణల ద్వారా భారతదేశాన్ని అర్థం చేసుకునే అవకాశం కల్పిస్తున్నాయానీ అన్నారు.అనంతరం భారత్ భారతి సంస్థ స్థాపకులు,జాతీయ అధ్యక్షులు వినయ్ పాత్రలే మాట్లాడుతూ...తమ విద్యాసంస్థలు నైపుణ్యం కలిగిన ఇంజినీర్లు వృత్తిపరులనే కాకుండా సామాజిక బాధ్యత కలిగిన,సాంస్కృతికంగా అవగాహన ఉన్న,దేశభక్తి గల పౌరులను కూడా తీర్చిదిద్దల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జగన్నాథ్ కుంజిహారి,పాఠశాల విద్యా వ్యూహ సలహాదారు అపర్ణ శంకర్ ప్రోగ్రామ్ ఇంచార్జ్ డా. మీనాక్షి,చంద్రశేఖర్ ప్రిన్సిపాల్ డా. సత్యనారాయ వివిధ విభాగదిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ప్రవీణ్ రెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లీకార్జునుడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



కల్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,జనవరి20(సూర్యరేఖ)** ఆమల్లీకార్జునుడి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ప్రజలు స్వామి వారి కల్యాణ మహోత్సవాల్లో పాల్గొని కన్నుల పండుగగా వేడుకలను జరుపుకోవాలన్నారు. నార్సింగి మున్సిపల్ పరిధిలోని మల్లన్న స్వామి ఆలయంలో మల్లికార్జునస్వామి కల్యాణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..స్వామి ఆశీస్సులతో ఈయేడాది పంటలు బాగా పండి ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. నార్సింగిలో ప్రతి యేడాది ఈ ఉత్సవాలను నిర్వహిస్తుంటారని అన్నారు.ఈ మేరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పాటు స్వామి వారి ఆశీస్సులు పొందుతారని అన్నారు.అంతేకాకుండా తాను సైతం ఈ కార్యక్రమంలో ఎంతో ఆనందాన్నిచ్చిందని వివరించారు.మల్లన్న ఆశీస్సులతో రాజేంద్రనగర్ నియోజకవర్గ అష్ట ఐశ్వర్యాలు,సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సైబరాబాద్ లో విలీనం





హైదరాబాద్ వద్దు-సైబరాబాద్ ముద్దు..

రాజేంద్రనగర్ అఖిలపక్ష కమిటీ సభ్యులు పోరెడ్డి ధర్మారెడ్డి

**రాజేంద్రనగర్,జనవరి20(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ ను ప్రజల అభిష్టాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం సైబరాబాద్‌లో విలీనం చేయాలని రాజేంద్రనగర్ అఖిలపక్ష కమిటీ సభ్యులు పోరెడ్డి ధర్మారెడ్డి అన్నారు.ప్రజల కోరిక మేరకే సైబరాబాద్ లో విలీనం చేసి అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని అన్నారు.ఈ మేరకు మంగళవారం డైరీఫాం చౌరస్తా ఐబీ ప్యాలెస్ లో జేఏసీ (అఖిలపక్ష కమిటీ) ఆధ్వర్యంలో పోరెడ్డి ధర్మారెడ్డి నేతృత్వంలో "హైదరాబాద్ వద్దుసైబరాబాద్ ముద్దు"అనే నినాదంతో మౌన నిరసన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోరెడ్డి ధర్మారెడ్డి మాట్లాడుతూ. అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిళ్లను హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేయకూడదని సైబరాబాద్ కార్పొరేషన్‌లోనే కొనసాగించాలని ప్రజలు డిమాండ్ చేశారు. డివిజన్ల పునర్విభజనలో రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసారని వివరించారు. హైదరాబాద్ కార్పొరేషన్ లో రాజేంద్రనగర్ అత్తాపూర్ సర్కిలను కలపడం ద్వారా అభివృద్ధి మొత్తం కుంటుపడిపోతుందన్నారు.ఇలా చేస్తే రాజేంద్రనగర్ అస్తిత్వం పూర్తిగా కోల్పోతుందన్నారు.కావున ప్రభుత్వం పునరాలోచించుకొని నిర్ణయం తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు.ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు నిరసనగా ఈ మౌన నిరసన చేపట్టామని నాయకులు తెలిపారు."ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా తీసుకునే ఏ నిర్ణయాన్నైనా జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు తెలంగాణ జాగృతి చలసాని విష్ణుమూర్తి సీపీఐ మండల కార్యదర్శి కె.నర్సింహారెడ్డి,సీపీఎం డివిజన్ కార్యదర్శి స్వామి, నాయకులు సుభాష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి,ముక్రం ఖాన్ జరుద్దీన్ వెంకటేష్ సరికొండదుర్గేష్,బంగి శ్రీను లక్ష్మమ్మ కే.గిరిబాబు నరేష్ ముదిరాజ్ సి.చిన్న జీవన్దాస్,సూర్యం,రాజు గౌడ్ మహమ్మఇద్రిస్ మహాత్మ,ఆసీఫ్ యూత్ ప్రెసిడెంట్ నరేందర్ డాక్టర్ రవీందర్ దేవదాస్ శేఖర్,ఆదిత్య,జైహింద్ రెడ్డి సదా సుమన్ అనుదీప్ అజయ్ అశ్వక్ శ్రవణ్ అఖిరా సలీం,ఖాజా అన్వర్,సారంగపాణి, ప్రకాష్ జి సత్యం,సయ్యద్ కాజా షఫీ వాణి నాగార్జున చారి హుస్సేన్ సాబీర్,ఖలీల్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇది వారసత్వం కాదు,సమర్ధతే ప్రామాణికం,ఇదీ అసలైన ప్రజాస్వామ్యానికి నిదర్శనం..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి20(సూర్యరేఖ)** కుమ్మర్వాడి మహాలక్ష్మినగర్ ప్రాంతంలోగల బాలాంజనేయ ఆలయంలో భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సమక్షంలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా నితిన్ నబిన్ పేరుపై శ్రీపరశురామ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా వారి సతీమణి లలిత ఇండోరియాతో కలసి పూజారి పండిత్ నగేష్ శర్మ చేతుల మీదుగా భక్తి శ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించి,హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నవరతన్ ఇండోరియా మాట్లాడుతూ...ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపికి 45ఏళ్ల యువ సారథిగా నితిన్ నబిన్ బిజెపి జాతీయ అధ్యక్షులుగా ఒక యువకుడికి జాతీయ స్థాయిలో పగ్గాలు చేపట్టడం భారత రాజకీయ చరిత్రలోనే ఓ సంచలనం అన్నారు.ఇది వారసత్వం కాదు,సమర్ధతే ప్రామాణికం ఇదీ అసలైన ప్రజాస్వామ్యానికి నిదర్శనం అన్నారు.నేటి యువత ఆలోచనలకు, ఆశయాలకు పట్టం కట్టే నాయకత్వం నవభారత నిర్మానానికి అది ఒక్క బిజెపితోనే సాధ్యంఅని నవరతన్ ఇండోరియా అన్నారు.ఈ పూజా కార్యక్రమంలో లోకేష్ ఇండోరియా,సేవకులు లక్ష్మణ్,శివ,సోను సింగ్ తదితరులు పాల్గొని బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు శ్రీమార్కండేయ జయంతి పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కాగలరు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి20 (సూర్యరేఖ)**కార్వాన్ మార్కండేయ భవన్ నందు గల శ్రీశివ మార్కండే దేవాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం శ్రీమార్కండేయ జయంతి కార్యక్రమం జరుపబడునని తెలంగాణ పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ. మార్కండే దేవాలయంలో ఉదయం గం.7లకు స్వామివారికి అభిషేకం,శ్రీ మార్కండేయ హోమము అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరుగునని కావున పరిసర ప్రాంతాల పద్మశాలి బంధు మిత్రులు,ప్రజలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని శ్రీమార్కండేయ స్వామి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుచున్నామని అంబటి శ్రీనివాస్ తెలిపారు.

## దుమ్ము,ధూళి,బ్లాస్టింగ్ శబ్దాల నుండి విముక్తి కల్పించాలని జిఎంకు వినతి..



**మందమర్రి,జనవరి20(సూర్యరేఖ)** పట్టణంలోని కేకే ఓపెన్ కాస్ట్ ఇసుక బంకర్ ఫ్యాక్టరీల నుంచి నిత్యం వెలువడుతున్న దుమ్ము ధూళి, బ్లాస్టింగ్ శబ్దాల నుండి పరిసర ప్రాంత ప్రజలకు విముక్తి కల్పించి,రక్షణ చర్యలు చేపట్టాలని ఏరియా సింగరేణి జిఎంను కోరారు.ఈ మేరకు మదర్ థెరీసా ఎడ్యుకేషనల్ &సోషల్ సర్వీస్ సొసైటీ (ఎన్జీఓ) ఆద్వర్యంలో మంగళవారం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దుమ్ము,ధూళి, బ్లాస్టింగ్ శబ్దాల మూలంగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అనేక ఇళ్లలో గోడలు,రేకులు పగిలిపోతుండటంతో పాటు ప్రజలు వివిధ రోగాల బారిన పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సింగరేణి యాజమాన్యం రక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బస్టాండ్ వర్తక వ్యాపార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనుకయ్యగౌడ్, బోరిగం వెంకటేష్,వనం నర్సయ్య,మాధవన్,జక్కని సత్యనారాయణ,అల్లంల పవయ్యా,రామటెంకి దుర్గరాజ్,సీపెల్లి సాగర్,మహిళ రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని కాపాడుకుందాం కలిసి రండి

**రంగారెడ్డి జిల్లా ఏఐటీయుసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్**

**రాజేంద్రనగర్,జనవరి20(సూర్యరేఖ)** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉన్న రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లను హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో కలపడం మరీ దారుణమని రంగారెడ్డి జిల్లా ఏఐటీయుసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు.ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని సైబరాబాద్ లో మాత్రమే రాజేంద్రనగర్,అత్తాపూర్ సర్కిళ్లను కలుపాలని అన్నారు.రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అరాంఘర్ చౌరస్తాలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం విభజిస్తుందో సమాధానం రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు చెప్పాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రజలందరూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనే ఉండాలని ఉత్సాహంతో ఉన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓంఎంఎస్ నెంబర్ 138 ను వెంటనే ఉపసంహరించుకోవాలని, రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు మమ్మల్ని మూడు ముక్కలుగా చేయడం మరీ దారుణమని ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారన్నారు. రాజేంద్రనగర్ ఉమ్మడి సర్కిల్ పరిధిలో పనులు అన్నింటిని వసూలు చేసి ఓల్డ్ సిటీలో ఖర్చు పెట్టాలని ఆలోచన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రజలంద రూ డిమాండ్ చేశారు.రాజేంద్రనగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ రాష్ట్ర శాసనసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఇతర దేశాలకు పోవడం తీవ్ర నష్టమని, నియోజకవర్గానికి కలగడం జరిగిందని మండిపడ్డారు.అసెంబ్లీ సమావేశంలో మన ప్రాంతాన్ని విభజిస్తున్న సమయంలో ఎమ్మెల్యే లేకపోవడంతో తీవ్ర అన్యాయమని అన్నారు.




ఇప్పటికైనా అర్థం చేసుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి తీసుక రావాలని కోరారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాబోయే కాలంలో డివిజన్ ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతుందని,ఈ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెబుతారని తెలిపారు.పార్టీలకు అతీతంగా పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరికగా తెలియజేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా మీరు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి రాజేంద్రనగర్ మండలాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనే ఉండే విధంగా ఒత్తిడి తీసుకురావాలని కోరారు.రాబోయే కాలంలో వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పుట్టగతులు ఉండవని వివరించారు.రాజేంద్రనగర్ మండల పరిధిలోని అన్ని రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు,కుల సంఘాలు విద్యార్థులు మేధావులు కార్మికులు స్వచ్ఛంద సంస్థలు అందరూ ముందుకు వచ్చి రాజేంద్రనగర్ ఉనికిని కాపాడుకోవడానికి అందరూ ముందుకు రావాలని కోరారు.కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతాన్ని తరలించకుండా స్థానిక ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకవేళ కాటేదాన్ ప్రాంతంలోని పారిశ్రామిక ప్రాంతాన్ని ఇతర ప్రాంతానికి తరలిస్తే లక్షలాది మంది కార్మికులు రోడ్డు పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. కార్మికులందరికీ ఈ ప్రాంతంలోనే ప్రభుత్వం ఉపాధి కల్పిస్తే తప్ప ఇలాంటి నిర్ణయాన్ని ఒప్పుకునే పరిస్థితి లేదని తెలిపారు. రాజేంద్రనగర్ ను కాపాడుకోవడానికి ప్రాణ త్యాగాలకైనా సిద్ధమవుతామని తెలిపారు. కాటేదాన్ ప్రాంతంలోని అటువంటి నాన్ పొల్యూషన్ లేని పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి ఉద్యమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి,ఆనంద్, బాలరాజ్, నరసింహ,రాజు నిరంజన్,వెంకట్ రెడ్డి,లక్ష్మారెడ్డి పాషా బాలు బాబు రామకృష్ణ మల్లారెడ్డి సతీష్ సత్యనారాయణ మహేష్ యాదవ్,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తమ ఇళ్లను కూల్చివేయాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**స్థానికులు డి.బాలమ్మ,పి.సునీత,కే. లక్ష్మీ,ఎస్.రాజమ్మలు**

**రాజేంద్రనగర్,జనవరి20(సూర్యరేఖ):** దశాబ్దాలుగా తమ కుటుంబాలు నివసిస్తున్న కొందరు పోలీసులతో కలిసి దౌర్జన్యంగా తమ ఇళ్ళను కూల్చి స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని డి.బాలమ్మ పి.సునీత కే. లక్ష్మీ,ఎస్.రాజమ్మ,లు ఆరోపించారు.జనవరి9వ తేదీన హైకోర్టును ఆశ్రయించాల్సిన అవసరం వచ్చిందని,హైకోర్టు వారు మూడు వారాలు స్టేటస్ కో జారీ చేశారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ వాసులు వెల్లడించారు. మంగళవారం హనుమాన్ నగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డి.బాలమ్మ పి.సునీత,కే. లక్ష్మీ,ఎస్.రాజమ్మ,లు తదితరులు మాట్లాడుతూ. 70 సంవత్సరాలుగా హనుమాన్ నగర్ సర్వే నంబర్ 311,12 ప్రాంతంలో తమ తమ కుటుంబ సభ్యులము నివసిస్తున్నామన్నారు. ఇప్పటికీ నాలుగవ తరం ప్రస్తుతం ఈ ఇళ్లలో



నివాసం ఉంటున్నట్టు తెలిపారు.నాడు పంచాయతీగా ఉన్న సమయంలో తమ తాతలు ఇల్లు కట్టుకునేందుకు అనుమతి తీసుకుని ఇంటి నంబర్లను తీసుకున్నారని తెలిపారు.ఇంటికి ప్రతి సంవత్సరం ఆస్తి పన్నులు చెల్లిస్తున్నట్టు తెలిపారు.ఇంటి నెంబర్ పైనే కరెంటు మీటర్లు తెలుపు రంగు రేషన్ కార్డులు,ఆధార్ కార్డులు,ఓటర్ ఐడి కార్డులు మంజూరు అయ్యాయన్నారు.ఈ పత్రాలన్నీ రికార్డు ప్రకారం గత ఐదు దశాబ్దాలుగా ఉన్నాయన్నారు.2020వ సంవత్సరం నుండి ఇక్కడి స్థలాలకు డిమాండ్ పెరగడంతో కొందరు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.పట్టాభూమి మదని కొందరు వచ్చారని,అప్పుడు నుంచి తమకు ఇబ్బందులు ప్రారంభమయ్యాయన్నారు.గతంలో సైతం మేము హైకోర్టును ఆశ్రయించామని హైకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిందన్నారు.గత కొన్ని రోజులుగా సి.వివేకానంద అనే వ్యక్తితో రాజేంద్రనగర్ ఏసీపీ కార్యాలయం పోలీసుస్టేషన్ నుంచి తమకు బెదిరింపులు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇళ్లను ఖాళీ చేసి వెళ్లాలని ఆ ఇళ్లను కూల్చివేయాలని తమను బెదిరిస్తున్నారని వివరించారు.దీంతో తాము హైకోర్టును ఆశ్రయించామని,వీరితో పాటు తమను రెవెన్యూ అధికారులు రెండు,మూడు రోజులకు ఒకసారి వచ్చి వేధిస్తున్నారని బోరున విలపించారు.ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

# ఆర్గానిక్ ఉత్పత్తులను కొనాలి

**వాటర్ సంస్థ మార్కెటింగ్ డైరెక్టర్ పెద్దింటి తాయప్ప**

**దామరగిద్ద,జనవరి20(సూర్యరేఖ) :** ఆర్గానిక్ పంటలు పండించాలని ఆర్గానిక్ ఉత్పత్తులను కొనాలని ఎజెండాతో ముందుకు సాగుతూ వాటర్ సంస్థ మార్కెటింగ్ డైరెక్టర్ పెద్దింటి తాయప్ప అన్నారు.దామరగిద్ద మండల కేంద్రంలో నాయిస్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఎఫ్‌పీఓ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వ ర్యంలో ఫిబ్రవరి 5 వ తేదీన దామరగిద్ద మండ లంలో ప్రారంభం కాబోతుందని వివరించారు. సీఈఓ వర్ధన్,క్లస్టర్ ఇంచార్జి వెంకటయ్య, అనిల్, శ్రీనివాస్ రెడ్డి,హెడ్ ఆఫీస్ డైరెక్టర్ ఈశ్వర్,బోర్డు మెంబర్ వసుంధర సేవకుడు మొత్తం 45 సభ్యులు పాల్గొన్నారు. ప్రధాన ఉద్దేశం ప్రకృతి వ్యవసాయం ఆర్గానిక్ ఉత్పత్తులు అండ్ సప్లై రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. భూమి నీరు,మహిళా సాధికారత, శశ్యామలం ఆహారం ఉపాధి ఐదు అంశాల పైన పనిచేస్తుందన్నారు. రైతులు పండించిన పంటను కొని ఆహార ఉత్పత్తులు తయారుచేసి సరఫరా చేయడం దీనిలో మహిళలు ప్రధానంగా పాత్ర పోషిస్తూ కంపెనీని ముందుకు తీసుకపోవుటలో మహిళ రైతులని ప్రోత్సహించడంలో స్వయం ఉ పాధి కల్పించడంలో ప్రధాన పాత్ర ఉంటుందన్నా




రు. దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన ప్రతి ఊరిలో వాటర్ సంస్థ పనిచేస్తుందన్నారు.వాటర్ సంస్థలో సభ్యులయి సంఘంలో భాగస్వాములకు కావాలని కోరుకుంటూ జరిగిన సదస్సులో మహిళలకు అవగాహన కల్పించారు.

## శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవం..




**మందమర్రి,జనవరి 20(సూర్యరేఖ)** శ్రీవాసవి మాత,ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణం దినోత్సవాన్ని వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పట్టణంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం మహిళలు పాల్గొని భక్తి శ్రద్ధలతో వాసవి మాత అమ్మవారికి కుంకుమార్చన,క్షీరాభిషేకం,పంచామృతాభిషేకం, కలశ ఊరేగింపు,మహాయాగం,పూర్ణాహుతి, అన్నసమర్పణ వంటి కార్యక్రమాలు జరిపించారు.ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి మంజుల మాట్లాడుతూ...ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీవాసవి మాత కన్యకాపరమేశ్వరి అమ్మవారు 'మాఘ శుద్ధ విదియ' తిథి రోజున అగ్నిప్రవేశ దినాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం భక్తి ప్రవత్తులతో పండుగను వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సెక్రటరీ గద్దం మాలతీ,కోశాధికారి గంప శ్రీదేవి,వాసవి వనిత క్లబ్ మహిళలు,పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## నార్లపూర్ లో మంత్రి వివేక్ కు ఘనస్వాగతం..



**మందమర్రి,జనవరి19(సూర్యరేఖ)** మందమర్రి పురపాలక సంఘం పరిధిలోని నార్లపూర్ లో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ నిర్మాణానికి రాష్ట్ర గనులు,కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి భూమి పూజ నిర్వహించారు.అభివృద్ధి పనుల ప్రారంభానికి సోమవారం రాత్రి గ్రామానికి చేరుకున్న ఆయనకు కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం, వార్డ్ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ...ఆరో వార్డు నార్లపూర్ గ్రామ అభివృద్ధిలో భాగంగా వార్డుకు నాలుగు కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.గ్రామంలో ప్రజల అవసరం మేరకు రోడ్లు డ్రైనేజీలు నిర్మించడం జరుగుతుంద న్నారు. గ్రామంలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం ఆధ్వర్యంలో గొల్లకుర్మ సంఘం నాయకులు సన్మానించి గొర్రెను బహుకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఆరవ వార్డు నార్లపూర్ ఇన్చార్జి అంకం రాజ్ కుమార్, నాయకులు చేగొండ శంకరయ్య,గోపతి శ్రీనివాస్,కోరే చిన్నగట్టు,ఎనుగుల బీరయ్య,బొలిశెట్టి వేణు, మేసినేని ప్రణయ్, కూన సత్యనారాయణ, వికలాంగుల సంఘం జాతీయ నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు స్వదేశీ సంకల్ప టూకే రన్




**కోరుట్ల :** పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు స్వదేశీ వస్తు వాడకం పై టూకే రన్ పరుగు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ స్వీతీ అనూప్ హాజరై మాట్లాడుతూ నేటి దేశ పరిస్థితులలో మనం అందరం స్వదేశీ వస్తు వాడకం పై అవగాహన కలిగి ఉండాలన్నారు.సరస్వతి శిశు మందిర్ విద్యార్థులు ఈరోజు స్వదేశీ సంకల్ప టూకే రన్ పెరుగు నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు.మనందరం కూడా స్వదేశీ వస్తువులు వాడుతూ మన దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఆనంతరం పాఠశాల ప్రబంధ కారిణి అధ్యక్షులు డాక్టర్ వేముల రవి కిరణ్ మాట్లాడుతూ నేటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మన దేశం నాలుగవ స్థానంలో నుండి మూడో స్థానానికి వెళ్లడానికి ఈ స్వదేశీ వస్తు వాడకం చాలా అవసరమని మనందరం కూడా స్వదేశీ వస్తువులనే ఎక్కువగా వాడాలని తద్వారా మన దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని చెప్పారు..అలాగే ఈ నెలలో వివేకానంద స్వామి జయంతి తోపాటు సుభాష్ చంద్రబోస్ జయంతి పురస్కరించుకొని ఈ స్వదేశీ సంకల్ప పరుగు నిర్వహించుకోవడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఒడ్నాల నరేష్, పాఠశాల ప్రబంధ కారిణి, కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్,కోశాధికారి నీలి శ్రీనివాస్, సమితి ఉపాధ్యక్షుడు కార్యదర్శులు వడ్లకొండ రాజ, గంగాధర్, చెట్పల్లి శంకర్,ప్రబంధ కారిణి సభ్యులు అందె శివ ప్రసాద్, ,కొత్త సందీప్,తాటికొండ విశాల్ సమితి సభ్యులు ముదిగొండ రాజేశం, భీమనాతి రాజా గంగారం, ,పిస్కా రమేష్,ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు గట్ల ప్రవీణ్, గట్ల శివకుమార్,న్యాయవాది బద్రి సృజన్,మార్గం నరేష్, వాసం పవన్, లింగ ఉదయ్ కుమార్,మానుక రజనీకాంత్,విద్యార్థులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ చొరబాటుదార్లను తరిమేయాలంటూ "ధర్మరక్షణ సభ"

ఈనెల 24న బాలాపూర్‌లో 'ధర్మ రక్షణ సభ'..
ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో జాగో హైదరాబాద్, ఛలో బాలాపూర్ ను విజయవంతం చేయాలి..
రాజేంద్రనగర్ ఉత్సవ సమితి కన్వీనర్ వై.శ్రీధర్





**రాజేంద్రనగర్,జనవరి20(సూర్యరేఖ)** ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో జాగో హైదరాబాద్, ఛలో బాలాపూర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ ఉత్సవ సమితి కన్వీనర్ వై.శ్రీధర్ అన్నారు.హైదర్ గూడ గాంధీ విగ్రహం వద్ద భాగ్యనగర్ ఉత్సవ సమితి చేపట్టిన జాగో హైదరాబాద్ చలో బాలాపూర్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం ప్రణవభక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఉత్సవ సమితి కన్వీనర్ వై.శ్రీధర్ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శనివారం జరగబోయే ఛలో బాలాపూర్ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివెళ్లాలని కోరారు.గత కొంతకాలంగా హైదరాబాద్ నగర శివారు పరిసర ప్రాంతాల్లో బంగ్లాదేశ్,మయన్మార్ దేశాల నుంచి వచ్చిన వారు చొరబడి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇది చాప కింద నీరులా విస్తరిస్తోందని, భవిష్యత్తులో వీరి వల్ల ఉగ్ర ముప్పు పొంచి ఉండే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. స్థానిక శాంతిభద్రతలకు విఘాతం కలగకముందే మేల్కొనాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు.బాలాపూర్ ఏరియాలో బంగ్లాదేశ్ రోహంగ్య చొరబటుదారులను అరెస్టు చేసి వెనక్కు పంపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రణభక్త సమాజం అధ్యక్షులు నరసింహ,చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి కొమురయ్య కాడం సుధాకర్,విజయ్ కుమార్ జయనంద్ రెడ్డి,పుస్తకాల అశోక్,మ్యాడమ్ మధుసూదన్, సిద్దేశ్వర్ కిరణ్,కిట్టు,సహదేవ రెడ్డి వరద రాజారెడ్డి,శ్రీరాములు,పెంటల శ్రీధర్ రెడ్డి,పి సుధాకర్ రెడ్డి,రాము,శివ,సోమారం సూరి జనార్ధన్ రెడ్డి,సుల్గే అశోక్ ఎల్.వెంకటేష్ జగన్,నరేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కిస్మత్ పూర్,హిమాయత్ సాగర్,లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం



**బండ్లగూడ,జనవరి20(సూర్యరేఖ)** హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు.స్నేహిత హిల్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన స్నేహిత హిల్స్ ఫేస్-1,2, బ్రాడ్ వే హోటల్, స్నేహిత హిల్స్,జేఎన్ఎన్ఆర్ యుయం క్వార్టర్స్,పెబెల్ సిటీ ప్రాంతాలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు,పీరంచెరు విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన షాదన్ మెడికల్ కాలేజ్,షాదన్ ఇంజనీరింగ్ క్యాంపస్,పీరంచెరు విలేజ్,వాసంతి ఆనంది అపార్ట్మెంట్స్,గిరిదారి అపార్ట్మెంట్స్,ఎంపైర్ ఈసింగ్ నియా విల్లాస్,పిఅండ్ టికాలనీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన అక్బర్ కాలనీ సబితాఇంద్రారెడ్డినగర్,పీరంచెర్ ఓల్డ్ విలేజ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందన్నారు.

**కిస్మత్ పూర్ లో..**

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం బుధవారం ఉదయం 10నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని రాక్ చర్చ్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీసాయికాలనీ,గవర్నమెంట్ స్కూల్, రాఘవేంద్ర కాలనీ,ఫైన్ ఆర్ట్స్ కాలనీ,ఎన్ఆర్ఐ టౌన్షిప్,రాధా రియాలిటీ,వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ,ఓంనగర్ కాలనీ,ఎస్ఎం ఎంక్లేవ్ 1,2, సిఎల్ విల్లాస్,పూజా విల్లా,రాక్ చర్చ్,క్రిత్తి విల్లాస్, ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు డిఫెన్స్ కాలనీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆర్వీ నిర్మాణ్,ట్రంప్ విల్లా,సాయిబాబాకాలనీ,డిఫెన్స్ కాలనీ,రామ్ కి విల్లా,ఖాదర్ ఎన్నారై,మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జేఎన్ఎన్యూఆర్ఎం ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన బ్యాంక్ కాలనీ,గాయత్రీ నగర్,యాదవ మిత్రకాలనీ, భారతి నగర్,సాయిబాబానగర్,ప్రశాంత్ నగర్ కాలనీ,బృందావన్ కాలనీ,వినాయక్ నగర్ కాలనీ కాలనీ,పాత గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలు, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యాపీఠం ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సరస్వతి విద్యాపీఠం,భవాని కాలనీ,శ్రీరి ఎంక్లేవ్, శ్రీనివాసన్ ఎంక్లేవ్,ధాత్రి లేఅవుట్,ఆనంద నగర్, కృష్ణానగర్, శివాజీ యూత్ బిల్డింగ్,బండ్లగూడ జాగిర్,పోచమ్మ టెంపుల్, వికాస్ నగర్, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బండ్లగూడ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆరే మైసమ్మ ప్రధాన రహదారి కాళికానగర్,ఎన్ఎఫ్ సి కాలనీ మల్లికార్జుననగర్,ఆదర్శనగర్ రోడ్ 1,5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రీనగర్,వికాస్ నగర్,ద్వారకా నగర్,యాదవ మిత్ర కాలనీ,శిరిడి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ,ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్,భారతీనగర్, ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎల్వీ ప్రసాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కేటీటి కాలనీ, శ్రీ బాలాజీ ఎంక్లేవ్,రాజాక్షేత్ర,గిరిదారి,గిరిదారి విష్ణ, దర్గా కలుస్తాం,ఎల్వీ ప్రసాద్, కీర్తి విల్లాస్,నమః మ్యాప్ కన్స్ట్రక్షన్,80 యాడ్స్,60 యాడ్స్,కిస్మత్ పూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కిస్మత్పూర్, రాఘవేంద్ర కాలనీ,శివసాయికాలనీ బాబమ్మకాలనీ, మైత్రి కాలనీ,వినాయక్ నగర్, మారుతికాలనీ,ఎస్సీ బస్తి,శ్రీకృష్ణకాలనీ,విల్లా గ్రీన్, ఆద్యవిల్లా,ఓయెన్ ఎక్స్ విల్లాస్,గృహ శిల్పి,గిరిదారి అపార్ట్మెంట్, హనుమాన్ టెంపుల్,ప్రెస్టేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు డాన్ బెస్కో ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మీ చల్ కాలనీ, వినాయక నగర్,డిడికాలనీ,కాళీ మందిర్, ఎన్ఎఫ్సీ కాలనీ,ఆదర్శనగర్,ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్,అరుణోదయ నగర్,సంధ్యా నగర్, జిఆర్ నగర్,మాచన్పల్లి ఎంక్లేవ్,ధహత్రి ఎంక్లేవ్ ఫీడర్ పరిధిలో ఉదయం10గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గల ప్రాంతాలైన శ్రీనివాసం ఎంక్లేవ్, ఆనంద్ నగర్ అశోక్ విహార్,సైబర్ శాంతి,పలాసియో విల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## ఈ నెల 23 న శ్రీ సరస్వతి విద్యాపీఠంలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం



**మందమర్రి,జనవరి20 (సూర్యరేఖ) :** వసంత పంచమి పురస్కరించుకుని ఈ నెల 23 న మందమర్రి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని,అక్షరాభ్యాసం చేయించుకోవాలనుకుని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రిన్సిపాల్ కట్ల శిరీష తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం మాదిరిగానే వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 23న సామూహిక అక్షరాభ్యాస మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అక్షరాభ్యాసం చేయించుకోవాలనుకునే చిన్నారుల పేర్లను ముందుగా పాఠశాలలో నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా పాఠశాల కమిటీ అధ్యక్షులు బండారు సూరిబాబు మాట్లాడుతూ..వసంత పంచమి రోజు విద్యాదేవత శ్రీ సరస్వతి మాత జన్మదినం కావడంతో ఈ విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించుకున్న పిల్లలకు మంచి విద్యాబుద్ధులు,ఉజ్వల భవిష్యత్తు కలుగుతాయని అన్నారు.పాఠశాల కార్యదర్శి దాసరి రాములు మాట్లాడుతూ..వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేసుకునే పిల్లలకు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఫోటోతో పాటు కుంకుమ అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం పూర్తిగా ఉచితమని,దీనికి అవసరమైన పూర్తి సహకారాన్ని కళ్యాణ్ సూపర్ మార్కెట్ యాజమాన్యం అందిస్తుందని పేర్కొన్నారు.ఈ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 9059777209,9014599910,9849631795 గల ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## 24వ కౌన్సిలర్ గా తన తల్లి హసీనాబేగంకు కాంగ్రెస్ పెద్దలు ఒక్క అవకాశం ఇవ్వండి..

**సబ్బండా వర్గాల బిడ్డగా కాలనీ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి..**
**యువనాయకుడు,న్యాయవాది యువనాయకుడు మొయిజ్**



**సంగారెడ్డి,జనవరి20(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల 24వ వార్డు హమాలీ కాలనీ బాలాజీనగర్ కాంతారెడ్డి కాలనీ ఫరీద్ నగర్ కాలనీ వాసుల సబ్బండ కులాల బిడ్డగా రాబోయే ఎన్నికల్లో మీ ఇంటిబిడ్డగా సేవ చేసే అదృష్ట భాగ్యం కలిగించాలని కాలనీ ప్రజల మద్దతుతో తన తల్లికి అవకాశం ఇవ్వాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ పెద్దలు అవకాశం ఇవ్వాలని భారీ మెజారిటీతో గెలుపొంది పెద్దల సహకారంతో కాలనీలో ఉన్న ప్రతి ఒక్క సమస్యలను తన సొంత కుటుంబసమస్యగా భావించి నిరంతరం అభివృద్ధికి కంకణం కట్టుకొని పేద,బడుగు,బలహీనవర్గాల కోసం తమను నమ్ముకొని ఓట్లు వేసిన ప్రజల కోసం నిరంతరం పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసి తీరుతామని అన్నారు.వచ్చే ఎన్నికల్లో పోటీ చేయటానికి కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో పార్టీపరంగా టికెట్ కేటాయించాలని పార్టీ పెద్దలకు వేడుకున్నారు.అలాగే వారి మాటను తూచా తప్పకుండా వారి సహాయ సహకారాలతో భారీ మెజార్టీతో గెలసి 24 వార్డు అభివృద్ధికి నిరంతరం సేవచేస్తానని,హసీనాబేగం అలాగే వారి చిన్న కుమారుడు న్యాయవాది యువనాయకుడు మొయిజ్ కాంగ్రెస్ పెద్దలు,కాలనీ,వార్డు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారు.వారికి మొయిజ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో 24వ వార్డు సభ్యులు ప్రతి ఒక్కరు ఇంటి బిడ్డగా ఆశీర్వదించాలని,ప్రతి ఒక్కరికి నమస్కరించి వేడుకున్నారు.ప్రజలు మంచి మనసున్న హసీనాబేగంను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని వివిధ సంఘాల నాయకులు ధీమా వ్యక్తం చేశారు.మొయిజ్ అందరితో చిరునవ్వుతో పలకరించే వ్యక్తి వారి అమ్మ గారిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.



# ఓ వైపు వెడ్డింగ్ రూమర్స్.. మరోవైపు 'కొత్త ప్రారంభం' అంటున్న మృణాళ్ ఠాకూర్

తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది మృణాళ్ ఠాకూర్. ఈ మరాఠీ ముద్దుగుమ్మ లైనప్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలున్నాయి. కాగా ఈ బ్యూటీ ధనుష్‌తో క్లోజ్‌గా కనిపిస్తుందని.. ఇద్దరూ ఫిబ్రవరి 14న పెళ్లిపీటలెక్కేందుకు రెడీ అవుతున్నారంటూ పుకార్లు షికారు చేశాయి. అయితే అలాంటిదేమీ లేదని అవన్నీ వట్టి పుకార్లేనని మృణాళ్ ఠాకూర్ సన్నిహితవర్గాలు వెల్లడించాయి.

ఇదిలా ఉంటే అందరి దృష్టిని ఈ టాపిక్ నుంచి మళ్లిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఆసక్తికర అప్‌డేట్ షేర్ చేసింది మృణాళ్ ఠాకూర్. కొత్త సంవత్సరం, కొత్త స్క్రిప్ట్, కొత్త ప్రారంభం.. అంటూ ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చింది. తాను హైదరాబాద్‌లో ఉన్నానని చెబుతూ.. కొత్త తెలుగు సినిమా కోసం పనిచేస్తున్నట్టు హింట్ ఇచ్చింది. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం అట్లీ–అల్లు అర్జున్ సినిమా ౼ాూ22లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ గురించే హింట్ ఇచ్చిందంటూ నెట్టింట చర్చ నడుస్తుంది. అయితే కొత్త ప్రాజెక్టు అనే సరికి మృణాళ్ ఠాకూర్ చేస్తున్న సినిమా ఇదేనా.. లేదంటూ పూర్తిగా కొత్త సినిమానా..? అంటూ డిస్కషన్స్ కూడా నడుస్తున్నాయి. ఈ భామ ఇంతకు ఏ సినిమా కోసం హైదరాబాద్‌కు వచ్చిందనేది సస్పెన్స్ నెలకొంది. కాగా మృణాళ్ ఠాకూర్, సిద్దార్థ్ చతుర్వేదితో కలిసి నటిస్తోన్న దో దివానే షెహర్ మే సినిమా ఫిబ్రవరి 20న విడుదల కానుంది. అడివిశేష్‌తో చేస్తున్న డెకాయిట్ మార్చి 19న విడుదల కానుంది.



## రెండోసారి తండ్రి కాబోతున్న డైరెక్టర్ అట్లీ

కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ, ఆయన భార్య ప్రియ తాము రెండోసారి తల్లిదండ్రులు కాబోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. మా ఇంట్లోకి మరో చిన్నారి రాకతో మా సంతోషం రెట్టింపు కాబోతోంది. అవును, మేము రెండోసారి తల్లిదండ్రులం కాబోతున్నాం! మీ దీవెనలు ఎల్లప్పుడూ మాపై ఉండాలని కోరుకుంటున్నాం. ప్రేమతోడ అట్లీ, ప్రియ, మీర్, బెక్కీ, యుకీ, చోకీ, కాఫీ మరియు గూఫీ. అంటూ అట్లీ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. 2014లో వివాహం చేసుకున్న ఈ జంటకు ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత 2023 జనవరిలో మొదటి సంతానంగా కుమారుడు మీర్ జన్మించాడు. ఇప్పుడు రెండేళ్ల విరామం తర్వాత మళ్ళీ తల్లిదండ్రులం కాబోతున్నట్లు ప్రకటించారు.




## ప్రేమికుల దినోత్సవం కానుకగా 'నిలవే'

సౌమిత్ పోలాడి హీరోగా నటిస్తూ సాయి కే వెన్నంతో కలిసి దర్శకత్వం వహించిన చిత్రం నిలవే. పీఓవీ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజ్ అల్లాడ, గిరిధర్ రావు పోలాడి, సాయి కే వెన్నం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు మేకర్స్. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు ప్రకటించారు. బిగ్గెస్ట్ మ్యూజికల్ లవ్ డ్రామాగా రూపొందిన ఈ చిత్రం, భావోద్వేగాలతో పాటు కొత్త ఆలోచనలతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందినట్టు చిత్ర బృందం వెల్లడించింది. ఈ చిత్రంలో సౌమిత్ పోలాడి, శ్రేయాసి సేన్ జంటగా నటించగా హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, రూపేష్ మారాపు, జీవన్ కుమార్, గురురాజ్, సిద్ధార్థ్ గొల్లపూడి, అనాల సుశ్మిత తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. విభిన్నమైన పాత్రలతో ప్రతి నటుడు తనదైన ముద్ర వేయనున్నారని దర్శక నిర్మాతలు తెలియజేశారు. ఈ సినిమాకు కళ్యాణ్ నాయక్ సంగీతం అందించగా, దిలీప్ కే కుమార్ సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# ఈ విజయం మీకే అంకితం! 'మన శంకరవరప్రసాద్ గారు' సక్సెస్‌పై మెగాస్టార్ ఎమోషనల్ నోట్

మెగాస్టార్ చిరంజీవి నటించిన లేటెస్ట్ సెన్సేషన్ "మన శంకరవరప్రసాద్ గారు" బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. ఈ సందర్భంగా చిత్రం సాధించిన అపూర్వ విజయంపై మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు. మన శంకరవరప్రసాద్ గారు చిత్రంకి ప్రేక్షక దేవుళ్లు చూపిస్తున్న ఆదరణ మరియు అపూర్వమైన విజయాన్ని చూస్తుంటే నా మనసు కృతజ్ఞత భావనతో నిండిపోతోంది. నేను ఎప్పుడూ చెప్పేది నమ్మేది ఒక్కటే నా జీవితం మీ ప్రేమాభిమానాలతో ముడిపడింది. మీరు లేనిదే నేను లేను. ఈ రోజు మళ్లీ అదే నిజమని మీరు నిరూపించారు. ఈ విజయం పూర్తిగా నా ప్రియమైన తెలుగు ప్రేక్షకులది, నా ప్రాణసమానమైన అభిమానులది, నా డిస్ట్రిబ్యూటర్లది, సినిమాకు ప్రాణం పెట్టి పనిచేసిన ప్రతీ ఒక్కరిది మరియు ముఖ్యంగా దశాబ్దాలుగా నా వెంట నిలబడి ఉన్నవారందరిది. వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే నా శక్తి. రికార్డులు వస్తుంటాయి, పోతుంటాయి, కానీ మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం. ఈ బ్లాక్ బస్టర్ విజయం వెనుక ఎంతో కృషి చేసిన మా దర్శకుడు హిట్ మిషిన్ అనిల్ రావిపూడికి, నిర్మాతలు సాహు & సుస్మితలకు, అలాగే మొత్తం టీమ్ అందరికీ, నాపై మీరందరూ చూపిన అచంచలమైన నమ్మకానికి ధన్యవాదాలు.. ఈ సంబరాన్ని అలాగే కొనసాగిద్దాం. మీ అందరికీ ప్రేమతోడ లవ్ యూ ఆల్ మీ చిరంజీవి. అంటూ మెగాస్టార్ రాసుకోచ్చాడు.




# ఆ సినిమాల్లో నన్ను చూసి నాకే ఛీ అనిపించింది : శర్వానంద్

టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్‌కి చాలా గ్యాప్ తర్వాత 'నారీ నారీ నడుమ మురారి'తో హిట్‌పడింది. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న విడుదలైన ఈ చిత్ర..తొలి రోజే పాజిటివ్ టాక్ సంపాదించుకుంది. పండక్కి ఎక్కువ సినిమాలు ఉండడంతో తొలి రోజు చాలా తక్కువ థియేటర్స్‌లో సినిమా రిలీజ్ అయింది. అయితే తొలి రోజే హిట్ టాక్ రావడంతో థియేటర్స్ సంఖ్య రోజు రోజుకి పెరిగిపోతుంది. కలెక్షన్స్ కూడా భారీగా వస్తున్నాయి. చాలా రోజుల తర్వాత తన సినిమాకు హిట్ టాక్ రావడం ఆనందంగా ఉందంటున్నాడు శర్వానంద్. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..తన పాత చిత్రాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కొన్ని సినిమాలు ఇప్పుడు చూసుకుంటే.. తనకే ఆసహ్యం కలుగుతుందని చెప్పారు. 'జాను(2019) సినిమా సమయంలో నాకు మేజర్ యాక్సిడెంట్ జరిగింది. నా చేయి కూడా పని చేయదని చెప్పారు. కానీ దేవుడి దయ, సంకల్ప బలంలో త్వరగానే రికవరీ అయ్యాను. అయితే ఆ సమయంలో నేను చాలా లావు అయిపోయాను. 'శ్రీకారం', 'ఆడవాళ్లు మీకు జోహార్లు' సినిమాల్లో చాలా లావుగా కనిపిస్తాను. కొన్నాళ్ల తర్వాత ఆ సినిమాలు చూస్తే.. 'ఛీ ఛీ..ఎలా ఉన్నా? నన్ను చూసి టికెట్స్ ఎందుకు తెగాలి?' అనిపించింది. అందుకే సినిమాల ఫెయిల్యూర్‌కి నేను కూడా ఒక కారణం అని భావించా. నన్ను నేను మార్చుకోవాలనుకున్నాను. ముందుగా నా శరీరాన్ని మునుపటి మాదిరిగా మార్చాలనుకున్నా. ముందుగా వాకింగ్ ప్రారంభించాను. ఆ తర్వాత రన్నింగ్, యోగా చేస్తూ డైటింగ్ చేశా.ఇప్పుడు నా లుక్ మారింది. నారీ నారీ నడుమ మురారి చిత్రంలో స్టైలీష్‌గా ఉన్నానని చెబుతున్నారు. బైకర్‌లో కూడా అలానే కనిపిస్తా.ఇకపై అన్ని మంచి సినిమాలు అందించడానికే కృషి చేస్తా' అని శర్వా చెప్పుకొచ్చాడు.



Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,